



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



విలేకరులు కావలెను

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్న వారికి ఆహ్వానం పలుకుతుంది

సంప్రదించాల్సిన చిరునామా

సెల్: 9849499960,9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 167 | మంగళవారం 17-06-2025 | పేజీలు : 12 | వెల-3




# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

- ప్రధాని సమక్షంలో విశాఖ యోగా డిక్లరేషన్
- 21న బీచ్ రోడ్డులో 5 లక్షల మందితో యోగాంధ్ర: సీఎం చంద్రబాబు
- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 11 ఏళ్లు
- విశాఖలో కార్యక్రమం చేపట్టాలని మోదీ అడిగారు
- దీంతో చరిత్రలో నిలిచేలా కార్యక్రమానికి శ్రీకారం
- లక్ష ప్రాంతాల్లో నిర్వహణ.. లక్ష్యం 2 కోట్ల మంది
- 22 అంశాల్లో గిన్నిస్ రికార్డుకు యత్నం
- 20న మాక్ ఈవెంట్.. లోపాలుంటే సరిచేస్తాం
- 21న ఉద్యోగులు, విద్యార్థులకు సెలవు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి
- గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి చిత్తూరులో పైలట్ ప్రాజెక్టు
- ఆ తర్వాత రాష్ట్రమంతా అమలు: సీఎం
- విశాఖలో యోగా వేడుకల ఏర్పాట్లపై సమీక్ష 2లో

రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నామని, అందులో భాగంగా 21న విశాఖలో 'యోగాంధ్ర'ను భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' సందర్భంగా ఆ రోజు ప్రధాని మోదీ సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమ సన్నాహాలను సమీక్షించేందుకు సోమవారం చంద్రబాబు విశాఖ వచ్చారు. క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్కే బీచ్‌రోడ్డు, ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానాలను సందర్శించారు. అనంతరం నోవాటెల్ హోటల్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో



# తోక కట్ చేస్తా

- అధికారంలో ఉన్నప్పుడు రౌడీయిజం చేశారు.. ఇప్పుడూ చేస్తానంటే కుదరదు
- ఇక్కడున్నది సీబీఎన్ అని గుర్తుంచుకోండి.. జగన్‌కు ముఖ్యమంత్రి హెచ్చరిక
- పరామర్శలు చేసుకోండి.. పోలీసులపై నోరుపారేసుకోవడం సరికాదు
- నోరు మూయించే సత్తా టీడీపీకి ఉంది.. వ్యవస్థలు నాశనం.. ఆర్థికం ఛిన్నాభిన్నం 2లో
- విశాఖ సహజసిద్ధ నగరం.. ముంబైకి దీటుగా అభివృద్ధి చేస్తా: చంద్రబాబు

'గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌కు వత్తాసు పలుకుతూ రాజకీయం చేస్తే సీరియస్‌గా ఉంటుంది. మంచిగా ఉంటే ఏమైనా సమాధానం చెబుతా. దారితప్పి పులివెందుల మార్క్ రాజకీయం చేయాలని చూస్తే తోక కట్ చేస్తా. లా అండ్ ఆర్డర్ చేతుల్లోకి తీసుకుంటే సీరియస్‌గా ఉంటుంది. ఎవ్వరినీ వదిలిపెట్టను'...అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. జగన్ తెనాలి వెళ్లి రౌడీ, గంజాయి బ్యాచ్‌కు వత్తాసు పలుకుతూ రాజకీయం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలోని వీ కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్తలతో సోమవారం సాయంత్రం సమావేశమయ్యారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎంతోమందితో రాజకీయంగా పోరాటం చేశానన్నారు. కానీ, ప్రస్తుతం రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థులతో పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. అటువంటివారి రాజకీయ ముసుగు తొలగించాలని, నేరస్థులను నేరస్థులుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. తానెక్కడా రాజీపడనన్నారు. తనకెవరిపైనా కక్ష లేదంటూ.. రాష్ట్రంపై ప్రేమ, పేదలపై అభిమానం మాత్రమే ఉన్నాయన్నారు. తప్పు చేసినవారు ఎవరైనా శిక్షార్హులేనని.. ఎప్పుడైనా తప్పకుండా శిక్ష అనుభవిస్తారని తెలిపారు. జగన్ పొగాకు రైతులను పరామర్శించేందుకు పొదిలి వెళ్లి.. ఎదురొస్తే తొక్కేస్తామంటూ ప్లకార్డులు ప్రదర్శించారని, మీకు ఎదురు ఎవరొస్తున్నారని చంద్రబాబు నిలదీశారు. 'పరామర్శలు చేసుకోండి. ఆ పేరుతో రౌడీయిజం, రుబాబు చేస్తామంటే కుదరదు. పోలీసులపై దాడి చేయడం, ఇష్టానుసారంగా నోరుపారేసుకోవడం సరికాదు. నోరు మూయించే సత్తా టీడీపీకి ఉంది' అని స్పష్టంచేశారు. ఇంకా ఏమన్నారంటే..

**వ్యవస్థలన్నీ విధ్వంసం..** కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయింది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేను గతంలో ఎన్నడూ చూడని పరిస్థితులు చూస్తున్నా. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసానికి గురైంది. అన్ని వ్యవస్థలనూ నాశనం చేసేశారు. విశాఖతోపాటు అనేక ప్రాంతాల్లోని తహశీల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ ఆఫీసులు, ఆస్పత్రులు, ఐటీఐలు.. ఇలా కనిపించిన ప్రభుత్వ ఆస్తులన్నింటినీ తాకట్టు పెట్టేసి అప్పులు చేసేశారు. మద్యపానం నిషేధిస్తామని చెప్పి.. వచ్చే 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టేశారు.

**అమరావతికి అభ్యంతరం లేదని..** రాజధానిగా అమరావతి ఎంపికపై అభ్యంతరం లేదని చెప్పిన వ్యక్తి మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాజకీయాల్లో ఉన్న ఏ వ్యక్తి కూడా ఇటువంటి పనులకు పాల్పడరు. శ్మశానమని, అవసరం లేదని, కేసులు పెట్టి నాశనం చేసే ప్రయత్నం చేశారు. మూడు ముక్కలాట ఆడిన వ్యక్తికి విశాఖ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు. విశాఖ సహజసిద్ధమైన నగరం. రాష్ట్రంలో అత్యధిక తలసరి ఆదాయం కలిగిన నగరం. రానున్న రోజుల్లో ముంబైకి దీటుగా అభివృద్ధి చేస్తా. విశాఖ అంటే నాకెంతో ఇష్టం. ఇక్కడి ప్రజలు మంచి వాళ్లు. అన్ని వేళల్లో టీడీపీకి అండగా నిలిచారు. విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి నీతి ఆయోగ్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది.

# సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల



- ఉదర సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరిన సోనియాగాంధీ
- సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు
- వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నట్టు వెల్లడి

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ (78) అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి.నిన్న రాత్రి సోనియాగాంధీకి అస్వస్థతగా అనిపించడంతో, ఆమె వ్యక్తిగత సిబ్బంది వెంటనే స్పందించి ఢిల్లీలోని సర్ గంగారామ్

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!



2లో

- రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి
- సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని మంత్రులకు సూచన

## ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచ్ లకు వైజాగ్ ఆతిథ్యమిస్తోందని గర్వంగా ప్రకటిస్తున్నాం






- పంచాయతీ ఎన్నికలపై మంత్రి పొంగులేటి ప్రకటన
- గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయ వాతావరణ
- రిజర్వేషన్లపై ఆశావహుల చూపు 2లో

## సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు



# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

ఈ వేడుక గిన్నీస్ రికార్డులకు ఎక్కేలా, చరిత్రలో నిలిచిపోయే అతి పెద్ద ఈవెంట్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 22 అంశాల్లో రికార్డులు నెలకొల్పాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలనేదే లక్ష్యమని చెప్పారు. 'దేశంలో మొత్తం లక్ష ప్రాంతాల్లో యోగా డే నిర్వహించాలని ప్రధాని చెప్పగా.. ఒక్క మన రాష్ట్రంలోనే లక్ష ప్రాంతాల్లో జరుపుతున్నాం. విశాఖపట్నం నుంచి భోగాపురం వరకు అందమైన బీచ్ ఉంది. ఈ రోడ్డులో ఐదు లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నాం. ఇందులో నెల రోజులు యోగా ప్రాక్టీస్ చేసినవారు 3.26 లక్షల మంది ఉన్నారు. వారికి యోగా మ్యాట్లు ఇస్తున్నాం. బీచ్ రోడ్డులో మొత్తం 326 కంపార్టుమెంట్లు పెట్టి, ఒక్కో దాంట్లో వెయ్యి మందితో యోగాసనాలు వేయిస్తాం. అందరికీ క్యూఆర్ కోడ్‌తో సీటింగ్ కేటాయిస్తారు. ప్రతి వంద మందికి ఒక టాయిలెట్, ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నాం. మొత్తం 5 లక్షల మందికీ యోగాంధ్ర టీ షర్టులు అందిస్తాం. తూర్పు నౌకాదళం 11 యుద్ధ నౌకలపై యోగా దినోత్సవం నిర్వహిస్తుంది. పాడేరులో శిక్షణ పొందిన 25 వేల మంది గిరిజన విద్యార్థులు విశాఖపట్నం వచ్చి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో యోగాసనాలు వేస్తారు. ఇది కూడా ఒక రికార్డు కానుంది. తొమ్మిదో తరగతి నుంచి ప్రతి విద్యార్థి యోగా నేర్చుకుని, నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి. దీనికి కుల, మత, ప్రాంతీయ, లింగ భేదాలు లేవని ప్రతి ఒక్కరూ చేయవచ్చు. యోగాతో అనారోగ్యాన్ని నివారించవచ్చు. రాష్ట్రంలో మొత్తం రెండు కోట్లతో మందితో యోగా చేయాలని భావించగా.. ఇప్పటికే 2.17 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారు. మూడు రోజులు యోగా చేసిన 25 లక్ష మందికి ప్రభుత్వం తరపున సర్టిఫికెట్లు ఇస్తాం. 21వ తేదీన వర్షం కారణంగా బీచ్ రోడ్డులో కార్యక్రమం నిర్వహించలేని పరిస్థితి వస్తే ప్లాన్-బీ కింద ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లు చేశాం. వర్షం పడకపోతే రెండు వేదికలపైనా కార్యక్రమం జరుగుతుంది. 106 పర్యాటక ప్రాంతాల్లో పది వేల మంది ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముందుకొచ్చారు' అని వివరించారు.

**పద్ధతి పాటించండి: సీఎం** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా ఆర్కే బీచ్‌లో నిర్వహించే కార్యక్రమానికి పార్టీ నేతలు గుంపులుగా రావద్దని, ప్రధాని నరేంద్రమోదీ ద ృష్టిలో పడాలని ప్రత్యేక ఆసక్తి చూపవద్దని నాయకులు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. కార్యక్రమాన్ని పద్ధతి ప్రకారం గిన్నీస్ బుక్ రికార్డు కోసం నిర్వహిస్తున్నామన్నా రు. దీనిలో అంతా యోగా ప్రాక్టీస్ చేసేవారు ఉంటారని స్పష్టంచేశారు. వారిని పక్కనపెట్టి నాయకులు, ఇతరులు వేదిక వద్దకు రావద్దని, అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలని చెప్పారు. ప్రధానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ సందరరేగా 1987లో నిర్వహించిన మహానాడును గుర్తు చేసుకున్నారు. అందరికీ పసుపు చొక్కాలు వేసుకొని రమ్మన్నామని, అలా రాని వారి చొక్కాలను పసుపు నీళ్ల డ్రమ్ములో ముంచి ఇచ్చామన్నారు.

**యోగా డిక్లరేషన్..** ముఖ్యమంత్రిగా తాను ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలన్నింటిలో ఇదే పెద్దదని, చరిత్రలో నిలిచిపోయేలా చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఆ రోజు కార్యక్రమం పూర్తయ్యాక ప్రధానితో కలిసి 'విశాఖ యోగా డిక్లరేషన్' ప్రకటిస్తామన్నారు. 'యోగాతో అనారోగ్యం తగ్గించుకోవచ్చు. ఇప్పుడు ఏదైనా వ్యాధి వస్తే మందులు తీసుకుంటున్నాం. అవన్నీ రసాయనాలు. అదే యోగా చేస్తే మందుల అవసరం ఉండదు. దీనివల్ల రూ.వేల కోట్ల ప్రజాధనం ఆదా అవుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి కొంత సమయం కేటాయించి యోగా చేయాలి. 21వ తేదీన బీచ్ రోడ్డుకు రాలేని వారు ఇళ్లల్లోనే యోగా చేయండి. త్వరలో రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా టెక్నాలజీ ఉపయోగించుకుని ప్రతి ఒక్కరికీ 'డిజిటల్ హెల్త్ రికార్డులు' ఇస్తాం. 20వ తేదీన విశాఖలో మాక్ ఈవెంట్ నిర్వహించి లోపాలుంటే సరిదిద్దుతాం. 21వ తేదీన ఉద్యోగులు, విద్యార్థులకు సెలవు' అని తెలిపారు.

**వారికి ఇబ్బందులు రాకూడదు** ఆర్కే బీచ్ వేదికగా భీమిలి వరకూ జరిగే యోగా వేడుకల్లో ఐదు లక్షల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్యంత్రికి వివరించారు. యోగా డేకు హాజరవుతున్న వారిని సమన్వయం చేసే బాధ్యతలు 607 సచివాలయాల సిబ్బందికి అప్పగించామన్నారు. ఉత్సవాల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఇబ్బందుల్లేకుండా చూడాలని కలెక్టర్‌ను, ఇతర అధికారులను సీఎం ఆదేశించారు. యోగా డేలో పాల్గొనే వారితో మాక్ యోగా నిర్వహించాలని సూచించారు. ఆ సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, సామాన్య ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధాని సహా ప్రముఖులు పాల్గొంటున్న నేపథ్యంలో భద్రతాపరంగా చేసిన ఏర్పాట్లను పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వాహనాల పార్కింగ్‌కు చేసిన ఏర్పాట్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట మంత్రి పి. నారాయణ, ఎంపీ ఎం. శ్రీభరత్, యోగాంధ్ర-2025 నోడల్ అధికారి ఎంటీ క ృష?బాబుతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పల్లెపోరులో కదలిక

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ నెలాఖరులోపు ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశానుసారం ప్రభుత్వ యంత్రాంగం మండల, జిల్లా పరిషత్‌లతో పాటు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసింది. గ్రామాలు, వార్డులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసింది. పంచాయతీ ఎన్నికలకైతే బ్యాలెట్ పేపర్ల ముద్రణను సైతం పూర్తి చేశారు. సోమవారం నిర్వహించే మంత్రుల సమావేశంలో రిజర్వేషన్లు, తదితర విషయాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల ఆఖరు వరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని ప్రకటించడంతో ఆశావహుల్లో కదలిక తీసుకువచ్చింది. దీంతో పోటీచేయడానికి అనుగుణంగా తమ మద్దతుదారులతో సమాలోచనలకు తెర తీయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.

– **కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలన** అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టం 2018 అమల్లోకి తీసుకువచ్చి 2019లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించింది. జనవరి 1న ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడింది. జనవరి 21, 25, 30 తేదీల్లో మూడు విడతల్లో పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించారు. ఫిబ్రవరి 1న సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. 2024 ఫిబ్రవరి 1వ తేదీతో పదవీకాలం ముగియడంతో జిల్లాలోని 335 పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొసాగుతోంది. 2018 ఆగస్టులో రాష్ట్రంలో తొలిసారిగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన వచ్చింది. 2019 జనవరి వరకు ఆరు నెలల పాటు కొసాగింది. ఆ తర్వాత రాష్ట్రంలో ప్రత్యేక పాలన రావడం ఇది రెండోసారి.

– **సందిగ్ధం వీడితేనే...** రాష్ట్రంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యుల రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాలేదు. ఆసెంబ్లీలో పంచాయతీ చట్ట సవరణ బిల్లును ఆమోదించినప్పటికీ కేంద్రప్రభుత్వం నిర?యాన్ని వెల్లడించలేదు. ఇప్పటి వరకున్న రిజర్వేషన్లు రెండోసారి వర్తిస్తాయా..? లేదా అనే విషయమై స్పష్టత రాలేదు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. ఈ నిబంధనలకు లోబడి 2019లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించారు. ఒకవేళ చట్టంలో మార్పులు చేస్తే జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ సామాజికవర్గాలకు రిజర్వేషన్లు కేటాయించే అవకాశ ముంది. జిల్లాలో 15 జడ్పీటీసీలు, 15 ఎంపీపీలు, 123 ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. గత ఏడాది జులై 4న పదవీకాలం ముగిసింది. వీటికి కూడా సర్పంచ్‌లకు మాదిరిగానే రెండు పర్యాయాలు రిజర్వేషన్ అమల్లో ఉంది. ఈనేపథ్యంలో ఆశావహులు ఇప్పటినుంచే తమ ప్రయత్నాలు ప్రారంభించారు.

– **మాస్టర్ ట్రైనీలకు శిక్షణ పూర్తి** స్థానిక సంస్థల పోరుకు ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చినా విజయవంతంగా నిర్వహిచేందకు జిల్లా అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపుతో పాటు బ్యాలెట్ పేపర్లు, బాక్సలను ఇప్పటికే సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించే సిబ్బందికి తరిీదు ఇచ్చే మాస్టర్ ట్రైనీలకు శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే సిబ్బందిని ఎంపిక చేయటం, వారికి శిక్షణ ఇవ్వటం వంటి అంశాలపై అధికారులు ద ృష్టి సారించనున్నారు.

– **నాయకుల ప్రతివ్యూహాలు**

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామనే మంత్రి ప్రకటనతో రాజకీయ నాయకులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అయా రాజకీయ పార్టీల నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. కుమరంభీం జిల్లాలో అధికార పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోవడంతో స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా తమ సత్తా చాటాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి ఉండగా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సమాలోచనలో పడ్డారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా జూపల్లి క ృష?రావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయన త్వరలో ఉమ్మడి జిల్లా నే తలతో సమావేశం నిర్వహించి స్థానికసంస్థల ఎన్నికలు ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలను సిద్ధం చేయనున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానికసంస్థల ఎన్నికల బాధ్యతలు పూర్తిగా ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జిలదే అని నిర్దేశించారు.

# తోక కట్ చేస్తా

ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఈ క్రమంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పరుగులు పెట్టిస్తున్నాం. సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు కాబోతోంది. దీనివల్ల విమానాల సంఖ్య పెరగడంతోపాటు మన పిల్లలే అందులో పని చేసే పరిస్థితి వస్తుంది. రాష్ట్రం నుంచి ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో సీట్లను ఇవ్వడం వల్ల ఢిల్లీలో పరపతి పెరిగింది. దీనివల్ల అనేక సమస్యలను పరిష్కరించుకోగలుగుతున్నాం.

**రాజకీయ భూతంపై ఆందోళన** రాష్ట్రానికి రూ.9.5 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి. పెట్టుబడుల కోసం ఎక్కడకు వెళ్లినా.. మీరున్నారు కాబట్టి వస్తాం.. కానీ రాష్ట్రంలో ఒక భూతం ఉంది. మళ్లీ వస్తే పరిస్థితేంటని ప్రశ్నిస్తున్నారు. ఆ భూతాన్ని రాజకీయంగా శాశ్వతంగా భూస్థాపితం చేశానని.. భయపడాల్సిన అవసరం లేదని చెబుతున్నాను. రాజకీయం అంటే తమాషా కాదు. మోసాలు, నేరాలు చేసి ఎదుటి వాళ్లపై వేయకూడదు. బాబాయిని లేపేసి సాక్షి పేపర్, టీవీలో గుండెపోటు అని స్క్రోలింగ్ వేశారు. నేను కూడా నమ్మేశా. అయితే ఆరోజు నేను కరెక్ట్‌గా వ్యవహరించి ఉంటే ఓడిపోయే వాళ్లం కాదు. సాక్షిలో నారాసుర పేరుతో కథనాలు వండి వార్చారు. కోడి కత్తి డ్రామాలు ఆడాడు.

**సూపర్ సిక్స్‌పై జనంలోకి వెళ్లాలి..** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నాం. ఈ విషయాన్ని ప్రజలకు కార్యకర్తలు తెలియజేయాలి. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని చెప్పాం. చెప్పినట్లుగానే ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ డబ్బులు జమచేశాం. రైతుల కోసం మూడు విడతల్లో అన్నదాతా సుఖీభవ కింద సాయం అందిస్తాం. ప్రతినెలా 1న పెన్షన్లు అందిస్తున్నాం. డీఎస్సీపై తొలి సంతకం పెట్టి 16 వేలకుపైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. దీపం పథకం కింద ఉచిత సిలిండర్లు అందిస్తున్నాం. టైట్లింగ్ యాక్ట్ తోపాటు కబ్జాలు, సెటిల్‌మెంట్లకు చెక్ పెట్టాం. %రి

**రిపోర్టు బాగా లేకుంటే పక్కకే**

**ఎమ్మెల్యేలకు బాబు వార్నింగ్** ప్రజలకు మేలు చేస్తూ 2029 విజయానికి రూట్ మ్యాప్ క్లియర్ చేద్దాం. ఎమ్మెల్యేల పనితీరుపై మొన్న సర్వే చేయించా. ప్రజల్లో రిపోర్టు బాగుంటే జిందాబాద్. లేదంటే నమస్కారం పెట్టి పక్కనపెట్టేస్తా. కార్యకర్తే అధినేత.. దీనిని సాధ్యం చేయడానికి ఎమ్మెల్యేలు పనిచేయాలి. కార్యకర్తల నుంచీ నివేదిక తెప్పించుకుంటా. వాళ్ల మద్దతు లేకపోతే పక్కనపెడతా. మనకు దేశంలో ఏ పార్టీకీ లేనంత సంస్థాగత బలముంది. కోటి సభ్యత్వం ఉంది. 60 ఓట్లు, 20 కుటుంబాలకు ఇద్దరు మనుషులను పెట్టుకున్నాం. కొత్తగా బూత్, యూనిట్, క్లస్టర్ కమిటీలు వేసుకుంటున్నాం. ఇప్పటికే కార్యకర్తలకు పదవులు ఇచ్చాం. ఇంకా ఇస్తాం. రోజులో సగం ప్రజల కోసం, మిగిలిన సగం పార్టీ కార్యకర్తల కోసం పని చేస్తున్నా. గడచిన ఎన్నికల్లో పార్టీ అదుతే విజయాన్ని నమోదు చేయడానికి వారు ఎంతగానో క ృషిచేశారు. వారికి అండగా ఉంటాం.

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనుంది. ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర?యం తీసుకున్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలపై విస్త ృతంగా ప్రచారం చేయాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

**వైద్య కళాశాలలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు** రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక ద ృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలల్లో ఉన్న సౌకర్యాలపై జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అసంత ృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల్లో సదుపాయాల కొరత ఉందని గుర్తించిన జాతీయ వైద్య మండలి, ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)లను ఈ నెల 18న ఢిల్లీకి రావాలని ఆదేశించింది. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్ విధానంలో ఈ సమావేశంలో పాల్గొనాలని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసి, నివేదిక సమర్పించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయా కళాశాలల్లో అవసరమైన అన్ని వసతులను రాబోయే మూడేళ్లలో సమకూర్చాలని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అనుమతుల వివరాలను తనకు అందజేస్తే, కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో మాట్లాడి వాటిని త్వరితగతిన మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటానని రేవంత్ రెడ్డి అధికారులకు తెలిపారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఒక ఆప్షనల్ సబ్జెక్టుగా నేర్పించాలి. జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి మంచి డిమాండ్ ఉంది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య, విద్య శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతి నెలా మూడో వారంలో తప్పనిసరిగా సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

# సోనియాగాంధీ హెల్త్ బులెటిన్ విడుదల

ఆసుపత్రికి తరలించారు. కొంతకాలంగా ఆమె ఉదర సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే నిన్న రాత్రి 9 గంటల సమయంలో ఆమెను ఆసుపత్రిలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో చేర్పించినట్లు గంగారామ్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. "సోనియాగాంధీ ఉదర సంబంధిత సమస్య కారణంగా నిన్న రాత్రి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉంది. వైద్యుల బ ృందం ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోంది" అని డాక్టర్ అజయ్ స్వరూప్ ఈరోజు విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొన్నారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# సీఎం చంద్రబాబు హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు..

పీయూష్ గోయల్ హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం రావడంతో క ృష?పట్నం పర్యటనను రద్దు చేసుకున్నారు. వీఐపీలు ప్రయాణించే హెలికాప్టర్‌లో తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంపై అధికారులు అలర్ట్ అయ్యారు. హెలికాప్టర్‌లో టెక్నికల్, సెక్యూరిటీ ప్రాబ్లమ్స్‌పై నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌ని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ హెలికాప్టర్‌ని వినియోగించవచ్చా.. లేదా? అనే అంశంపై నివేదిక ఇవ్వాలని డీజీపీ కోరారు.

# ఐసీసీ వరల్డ్ కప్ మ్యాచ్ లకు వైజాగ్ ఆతిథ్యమిస్తోందని గర్వంగా ప్రకటిస్తున్నాం:

## 2025 ఐసీసీ మహిళల ప్రపంచకప్‌నకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం

## విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ

## రాష్ట్ర క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక మైలురాయిగా అభివర్ణన

## యువత, ముఖ్యంగా బాలికలకు ఈ ఈవెంట్ గొప్ప సూర్తిదాయకం

## ప్రపంచ క్రికెట్‌లో ఏపీ కేంద్ర స్థానంలో నిలవడం పట్ల మంత్రి లోకేశ్ హర్షం

## భారత జట్టుకు మద్దతుగా

### స్టేడియాలు నింపాలని పిలుపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో ప్రతిష'త్మక అంతర్జాతీయ క్రీడా కార్యక్రమానికి వేదిక కానుంది. భారత్ లో ఈ ఏడాది జరగనున్న ఐసీసీ మహిళల ప్రపంచకప్ క్రికెట్ పోటీలకు రాష్ట్రం ఆతిథ్యమివ్వనుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం ప్రకటించారు. ఈ అంతర్జాతీయ టోర్నమెంట్‌లోని కొన్ని మ్యాచ్‌లు విశాఖపట్నంలోని ప్రఖ్యాత ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరుగుతాయని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్ర క్రీడారంగ ప్రగతిలో ఒక కీలక ఘట్టమని, యావత్ రాష్ట్రానికి గర్వకారణమని ఆయన అభివరి?ంచారు. మంత్రి నారా లోకేశ్ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ మహిళా క్రికెటర్లను విశాఖలోని ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన ఏసీఏ-వీడీసీఏ స్టేడియం స్వాగతించనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ ప్రస్థానంలో ఇది ఒక చారిత్రాత్మక అధ్యాయమని, రాష్ట్రానికి దక్కిన గొప్ప గౌరవంగా దీనిని పరిగణిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఒక క్రీడా కార్యక్రమంగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న బాలికలు పెద్ద కలలు కనడానికి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అడ్డంకులను అధిగమించడానికి ఈ ఈవెంట్ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యువజన సాధికారత, క్రీడల పట్ల తనకు ప్రగాఢమైన ఆసక్తి ఉందని గుర్తు చేస్తూ,

ప్రపంచ క్రికెట్ వేదికపై ఆంధ్రప్రదేశ్ కేంద్ర స్థానంలో నిలవడం పట్ల తాను అమితమైన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ సందరరేగా క్రీడాభిమానులందరూ ఏకతాటిపైకి వచ్చి, స్టేడియాలను నింపి, భారత మహిళా జట్టుకు (ఉమెన్ ఇన్ బ్లూ) మద్దతు తెలిపి, విశాఖ సత్తాను ప్రపంచానికి చాటాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ అంతర్జాతీయ పోటీల నిర్వహణ ద్వారా రాష్ట్ర కీర్తి ప్రతిష'లు మరింత ఇనుమడిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు క ృషి చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు తన ట్వీట్ లో ఐసీసీ మహిళల వరల్డ్ కప్ లో విశాఖలో జరిగే మ్యాచ్ ల షెడ్యూల్ ను కూడా పంచుకున్నారు. ఈ వేదికపై మొత్తం 5 లీగ్ మ్యాచ్ లు జరగనుండగా... వాటిలో భారత్ ఆడే రెండు మ్యాచ్ లు ఉన్నాయి. అక్టోబరు 9న దక్షిణాఫ్రికా, అక్టోబరు 12న ఆస్ట్రేలియాతో టీమిండియా మహిళల జట్టు తలపడనుంది.

# జింకల కుటుంబంలో అతి పెద్దది సాంబార్

## -8 అడుగులు 3అంగుళాలు ఎత్తు.

**మంత్రాలయం జూన్16 (నందిదినపత్రిక ప్రతినిధి)** అడవులు మరియు అడవులలో నివసించే దక్షిణ మరియు ఆగ్నేయాసియాకు చెందినది, జింకలకుటుంబంలో అతిపెద్ద సభ్యులలో సాంబార్ ఒకటి. ఈ జింక 8 అడుగుల 3 అంగుళాలు లేదా 2.5 మీ. ఆకులు మరియు ఇతర వృక్షసంపద వాటి ఆహారాన్ని ఎక్కువగా తయారు చేస్తాయి. అవి ఏకాంత జంతువులు. ఆడపిల్లలతో, చిన్నపిల్లలతో కనిపిస్తాయి. వాటి ప్రధాన ప్రెడేటర్ పులి. ఒక పెద్ద సాంబార్ 5 రోజుల వరకు పులిని పోషించగలదు.



# సెప్టెంబరు కోటా తిరుమల శ్రీవారి సేవల టికెట్ల విడుదల తేదీలు ఇవే!

తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమైన సమాచారం. సెప్టెంబర్ నెలకు సంబంధించిన శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు మరియు వసతి గదుల కోటా విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) సోమవారం ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తదనుగుణంగా తమ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తితిదే సూచించింది. శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు మరియు వసతికి సంబంధించిన టికెట్లను కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ %ట్ట్రజూం:'//ఎవఋుర్ష్టఋుఋఎం.ఖజూ.స్త్రశీఙ.ఱఅ% ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని, ఇతర అనధికారిక వెబ్‌సైట్లు లేదా మధ్యవర్తులను ఆశ్రయించవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు విజ్ఞప్తి చేసింది.

**వివరాల్లోకి వెళితే...ల్ల** శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను జూన్ 18వ తేదీ ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఇ-సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం భక్తులు జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఎలక్ట్రానిక్ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు, జూన్ 20 నుంచి జూన్ 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు నిర్దేశిత రుసుము చెల్లించి తమ టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. జూన్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లను విడుదల చేస్తారు. అదేరోజు, అంటే జూన్ 21న మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటా టికెట్లను భక్తులు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. జూన్ 23వ తేదీన పలు ముఖ్యమైన టికెట్లను టీటీడీ విడుదల చేయనుంది. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్లు అందుబాటులోకి వస్తాయి. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు ఆన్‌లైన్ కోటా టికెట్లను విడుదల చేయనున్నారు.

# అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి



## అధికారులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో , జూన్ 16: నంది పత్రిక** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంత ృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంత ృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.. ఒంటిమిట్ట మండలానికి చెందిన వెంకటసుబ్బమ్మ తమ పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింప జేయాలని అభ్యర్తించారు. తొండూరు మండలానికి



చెందిన శ్రీనివాసులు పంట నష్టపరిహారం ఇప్పించాలని అర్జీని సమర్పించారు. వేంపల్లి మండలానికి లక్ష్మీ నారాయణ తన భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, మెప్మా పిడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా తోడుంటే ఆరోగ్యం మీ వెంటే !

## చైర్ పర్సన్ బీసీఎన్ శాంత



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక), జూన్ 16** : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కుప్పం పబ్లిక్ స్కూల్, కుప్పం జూనియర్ కళాశాలలో యోగాసానల కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మే నెల 21 నుండి జూన్ నెల 21 వరకు యోగ కార్యక్రమాలు నిర్వహించామని చైర్ పర్సన్ శాంతా తెలిపారు. శాంత మాట్లాడుతూ...యోగా సాధన ద్వారా ఆత్మవిశ్వాసం మేధాశక్తి పెరిగి ఎటువంటి ఒత్తిడి లేకుండా రక్తప్రసరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బీసీఎన్ శాంత, కుప్పం పబ్లిక్ స్కూల్ హెచ్ఎం దమయంతి, కుప్పం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుప్రియ, నాయకులు సత్యేంద్ర శేఖర్, సుబ్రహ్మణ్యం, వేలు, రవి, ఇరానే నబి పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ పరిశీలకులుగా ఆర్వో ఆసిఫ్, మోహన్ కుమార్, సుష్మ కల్పనలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు కు అప్పన్న చందనం ప్రసాదం.

## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై 11 అంశాలు తో వినతి పత్రం.

## సానుకూలంగా స్పందించారన్న గంట్ల శీను బాబు

**విశాఖపట్నంఎన్ ఎ డి కొత్త రోడ్. చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక** విశాఖ నగర పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు సింహాచలం అప్పన్న చందన ప్రసాదాన్ని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి,నావెల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగంట్ల శ్రీనుబాబు అందజేశారు. ఈ మేరకు సోమవారం విశాఖ విమానాశ్రయంలో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకొని అత్యంత మహిమాన్వితమైన చందన ప్రసాదం శ్రీనుబాబు అందజేయగా ముఖ్యమంత్రి వెంటనే కళ్ళకు అద్దుకొని దానిని స్వీకరించారు. అలాగే జర్నలిస్టులుకు సంబందించిన 11 పెండింగ్ సమస్యలపై ముఖ్యమంత్రి కి శ్రీనుబాబు వినతిపత్రం అందజేశారు. ఇళ్ల స్థలాల సమస్యతోపాటు ప్రధానమైన 11 అంశాలు ఈ వినతిపత్రంలో పొందుపరిచినట్లు శ్రీను బాబు ముఖ్య మంత్రి కి విపులంగా వివరించారు..వీటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా



స్పందించి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నట్లు శ్రీను బాబు తెలిపారు..

# దోమల నివారణకు ప్రతిరోజూ మందులు పిచికారీ చేయండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక** నగరంలోని మురుగునీటి కాలువల్లో దోమలు వ ృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పారిశుధ్య పనులను కమిషనర్ కార్పొరేటర్ దూది కుమారి , అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వ ృద్ధి చెందుతున్నాయని అన్నారు. దోమలు వ ృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. అలాగే స్కావెంజర్స్ కాలనిలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపైన ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ.రాజు, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



# క్షేత్రస్థాయిలో ప్రతిరోజు యోగాబ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలి.

## యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి...



**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక** యోగా ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్, మండల, సచివాలయ స్థాయిలో యోగ అభ్యసన కార్యక్రమాల నిర్వహణ, యోగ అభ్యాసకుల హాజరు తదితర అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంపై రాష్ట్రస్థాయిలో ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నందున జిల్లాలో వివిధ లొకేషన్స్ లో ప్రతిరోజు నిర్వహించే యోగా కార్యక్రమాల ఫోటోలు, అభ్యాసకుల హాజరు డేటాను అభ్యాసన కార్యక్రమం పూర్తయిన వెంటనే అప్డేట్ చేయాలన్నారు. యోగభ్యసన కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలో జిల్లా 13వ స్థానంలో ఉందని, దానిని రెండు, మూడు స్థానాలకు చేరుకునే విధంగా క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగా భ్యాసనకు హాజరైన ప్రతి ఒక్కరిని క్యూఆర్ కోడ్ ద్వారా హాజరు నమోదు చేయించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభం అయినందున పాఠశాల, కళాశాల విద్యార్థులు యోగా కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులను కలిసి వారిని కూడా ఈ యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు ద ృష్టి పెట్టాలని సంబంధిత ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రస్తుతం యోగా కార్యక్రమం మూడో స్టేజ్ లో ఉన్నామని రాబోయే మూడు రోజులలో సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండి యోగా కార్యక్రమాలు నిర్వహించి సంబంధిత ఫోటోలు హాజరు డేటాను అప్డేట్ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల సిబ్బంది, ట్రైనర్లతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి యోగా కార్యక్రమాల నిర్వహణ వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో కొంతమంది ఎంపీడీవోలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, యోగా కార్యక్రమాల నిర్వహణలో విధులు అలసత్వం వహించిన, నిర్దేశించిన లక్ష్యాలు సాధించకపోయిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమన్నారు. యోగఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రస్థాయిలో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండే విధంగా అధికారులు కష్టపడి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను కోరారు.

ఈ గూగుల్ మీట్లో జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# కొండపల్లి మున్సిపాలిటీ తెలుగుదేశం కైవసం.



## ఇది ప్రజావిజయం.

## -మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు

## కొండపల్లి మున్సిపల్ చైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు, మొదటి వైస్ చైర్ పర్సన్ గా కరిమికొండ శ్రీలక్ష్మి, రెండవ చైర్ పర్సన్ గా చుట్టుకుదురు శ్రీనివాసరావు.


## ఫలితాలు ప్రకటించిన ప్రిసైడింగ్ అధికారి కావూరి చైతన్య.

**ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీచీఫ్ బ్యూరో జూన్,16. నంది పత్రిక** కొండపల్లి మున్సిపాలిటీని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. ఈ మేరకు అధికారులు ఫలితాన్ని నిర్ధారించారు. కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఇరు పక్షాల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో సీల్డ్ కవర్ ను తెరిచారు. కోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో ఉన్న ప్రకారం ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. కొండపల్లి మున్సిపల్ చైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు, మొదటి వైస్ చైర్ పర్సన్ గా కరిమికొండ శ్రీలక్ష్మి, రెండవ చైర్ పర్సన్ గా చుట్టుకుదురు శ్రీనివాసరావులను సీల్డు కవర్లో పేర్కొన్న ఆదేశాల ప్రకారం ఎన్నిక ఫలితాన్ని నిర్ధారించినట్లు విజయవాడ ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి కావూరి చైతన్య వెల్లడించారు. అనంతరం కొండపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్-1, వైస్ చైర్మన్-2 ల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.

**ఇది ప్రజావిజయం:** ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాదు కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఫలితాలు ప్రకటించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ విజయం పట్ల ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాదు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజా విజయం అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల ఫలితాలు ప్రకటించారన్నారు. దీన్ని కూడా ప్రతిపక్ష సభ్యులు అడ్డుకుని ఎన్నిక ప్రకటన వాయిదా వేయాలని కోరటం వారి అవివేకం అన్నారు. ఒకవేళ టాస్ వేస్తే ఫిఫ్టీ ఫిఫ్టీ చాన్స్ వస్తుందని వైసీపీ వాళ్ళు దురాలోచనలో ఉన్నారని అన్నారు. అప్పటి సీల్డ్ కవర్లో ఉన్న ప్రకారం ఫలితాలు ప్రకటించారన్నారు. ఒకవేళ మళ్ళీ కోర్ట్ మళ్ళీ ఎన్నికలు నిర్వహించమని ఆదేశిస్తే దానికి కూడా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు స్పష్టం చేశారు. తమకు కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్లో సంపూర? మెజారిటీ ఉందన్నారు. మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ చంద్రబాబు ఇంటిపై దాడి చేసే దమ్ము, ధైర్యం ఎవరికైనా ఉందా? అని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు ప్రశ్నించారు. తమను సంస్కారవంతంగా ఉండమని, కక్ష పూరిత చర్యలు వద్దని సీఎం చంద్రబాబునాయుడు ఉపదేశించారని అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు దురుసు ప్రవర్తన లేకుండా మేము చాలా పద్ధతిగా, హుందాగా ఉంటున్నామన్నారు. మేము తలచుకుని ఉంటే ఏపీలో 164 సీట్లు సాధించిన తొలిరోజే జోగి రమేష్ ఇల్లు నామరూపాలు లేకుండా పోయేదన్నారు. ఒకవేళ జోగి రమేష్ నేను గతంలో చేసిన తప్పును మళ్ళీ పునరావ ృతం చేస్తాననే మాట గనుక బయటకు వస్తే మేము చంద్రబాబు పవన్ కల్యాణ్ చెప్పిన మాట కూడా వినమని స్పష్టం చేశారు. వెనుకటి నుంచి ఉన్న సూక్తులు ఎప్పుడూ వాస్తవాలు చెబుతూ ఉంటాయన్నారు. నువ్వు జాగ్రత్తగా ఉండు లేకపోతే నాకే పగులుతుంది అని వీపు ఎప్పుడూ నోటిని బతిమిలాడుకుటుందన్నారు. జోగి రమేష్ మీకు గౌరవంగా చెబుతూ ఉన్నామని ఎమ్మెల్యే క ృష?ప్రసాదు పేర్కొన్నారు. ఇకనైనా అసంబద్ధ మాటలు, ప్రేలాపనలు మానుకోవాలని హితవుపలికారు. ఎన్నికల కార్యాచరణ పూర్తి అయిన వెంటనే ఎమ్మెల్యే క ృష?ప్రసాదు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబు, మొదటి వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన కరిమికొండ శ్రీలక్ష్మి, రెండవ చైర్ పర్సన్ గా ఎన్నికైన చుట్టుకుదురు శ్రీనివాసరావులను ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీడీపీ కుటుంబ సభ్యులు మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.



# పశ్చిమగోదావరి జిల్లా డిపిఓగా ఎన్.రామ్ నాథ్ రెడ్డి, భీమవరం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గా ఎ.రాంబాబు పదవి బాధ్యతలు చేపట్టారు



**భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక** ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలలో జిల్లాకు కేటాయించిన జిల్లా పంచాయతీ అధికారి, భీమవరం సహాయ మున్సిపల్ కమిషనర్ సోమవారం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాను పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేసేందుకు క ృషి చేయాలని సూచించారు. వర్మీ కంపోస్ట్ యూనిట్లను నూరు శాతం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో ఇప్పటికే చాలా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనికి అనుగుణంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలను అమలు చేయాలని సూచించారు. ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వున్నారు.



# జర్నలిస్టు పిల్లల చదువులకు భరోసా





## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. జూన్ 16 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయుల పిల్లల చదువుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు.సోమవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల మిత్రబృందం నంద్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని వినతి పత్రాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయుల పిల్లల ఫీజు రాయితీ విషయంలో ప్రభుత్వ జిల్లా మరియు మండల విద్యాశాఖ అధికారులు మీకు సహకారం అందిస్తారని భరోసనిచ్చారు.అదే విధంగా రానున్న రోజుల్లో ఫీజు రాయితీపైన విద్యాశాఖ అధికారులు సమీక్షించి నిర?యం తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లల భవిష్యత్తు కోసం ఉచిత విద్య అందించాలని జిల్లా కలెక్టర్ వారిని కోరగా, సానుకూలంగా స్పందించారన్నారు.త్వరలో ఈ విషయంపైన కలెక్టర్ ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉందన్నారు.జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా మాట్లాడుతూ రానున్న రోజుల్లో పాత్రికేయుల సంరక్షణకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ పనిచేస్తుందన్నారు.కేవలం పాత్రికేయులకే కాకుండా ప్రజా సమస్యలపైన కూడా ఐరా పనిచేస్తుందని తెలిపారు.ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీను మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం,

మరియు తమ హక్కుల సాధన కోసమే ఐరా పనిచేస్తుందని,రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐరా పనిచేస్తుందని అన్నారు.పాఠశాలలో ఫీజులు కట్టలేని కలం వీరులకు మేమంతా అండగా ఉంటూ వారి సంక్షేమం మరియు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐరా రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,జిల్లా కార్యదర్శి రంగ మరియు ఐఆర్ఏ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా సహాయ అగ్నిమాపక అధికారిగా కె.శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం, ఆకివీడు అగ్నిమాపక అధికారులుగా కె.వి. మురళి కొండబాబు, జి.వేంకటేశ్వరరావులు నియామకం

## జిల్లా అగ్నిమాపక అధికారి ఏ.శ్రీనివాసరావు




భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 16 నది పత్రిక ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా భీమవరం అగ్నిమాపక కేంద్రమునకు జిల్లా సహాయ అగ్నిమాపక అధికారిగా కె.శ్రీనివాసరావు భాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు భీమవరం అగ్నిమాపక కేంద్రములో పని చేస్తున్న సి.హెచ్. సూర్య ప్రకాశ్ రావు బదిలీ కావడం జరిగిందన్నారు. అలాగే తాడేపల్లిగూడెం అగ్నిమాపక కేంద్రమునకు కేంద్ర అధికారిగా కె. వి. మురళి కొండబాబు నియామకం కాగా ఇప్పటివరకు పనిచేసిన జి.వి. రామరావు బదిలీపై వెళ్ళడం జరిగింది. పదవి విరమణ ద్వారా ఖాళీగా ఉన్న ఆకివీడు అగ్నిమాపక కేంద్రమునకు కేంద్ర అధికారిగా జి.వేంకటేశ్వరరావును బదిలీపై నియమించడం జరిగిందని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఏ.శ్రీనివాసరావు తెలిపారు

# వయో వృద్ధుల సంరక్షణ చర్యలకు విజ్ఞప్తి..



భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక రోజురోజుకు పెరిగిపోతున్న వృద్ధులపై అఘాయిత్యాలు, బిడ్డల నుండి వేధింపులు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుంది అని ఈవిషయంపై వృద్ధుల రక్షణ కొరకు తగు చర్యలు తీసుకోమని జూన్ 15 ప్రపంచ వయోవృద్ధులు వేధింపుల నివారణ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు సోమవారం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ని జిల్లా మరియు భీమవరం వృద్ధుల సంక్షేమ సంఘాల సభ్యులు కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించారు ఈ సందర్భంలో జిల్లా కార్యదర్శి కోటికలపూడి చిట్టివెంకయ్య, భీమవరం సంఘ అధ్యక్షుడు నల్లం నాగేశ్వరవు, అప్పీల్లెట్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోనం పాండు రంగారావు, మట్లపూడి సత్యనారాయణ, దిరిసాల సత్యనారాయణ, ఈశ్వరావు, తాళ్లపూడి గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ మండల సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాల నిర్వహిస్తాం..




## గ్రామీణ ప్రాంతాలలో పార్టీ పటిష్టత కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలి

## కార్మిక కర్షక ఉద్యమాలకు వేదికగా ఉన్న బద్వేల్ లో జరుగుతున్న సిపిఐ 25వ మహాసభను జయప్రదం చేయండి

బద్వేల్ జూన్ 16 నంది పత్రిక: సంపాదన సృష్టించే శ్రమజీవులను విశ్రమించిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని ప్రజా రజక పరిపాలన అందించే పాలకులకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని ఈ దేశంలో సిపిఐ పురుడు పోసుకొని 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం బద్వేల్ రూరల్ మండల ద్వితీయ మహాసభ భాకరాపేట సమీపంలోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ నందు పడిన వెంకటరమణ అధ్యక్షతన జరిగినది మహాసభ ప్రారంభానికి సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ...... పాలకులు మారుతున్న ప్రజల తలరాతలు మారడం లేదని నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో సరైనటువంటి రోడ్లు నీళ్లు కరెంటు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అందుకే మండల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం విధులు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాల లో నెలకొని ఉన్న సమస్యలపై ప్రతి పార్టీ సభ్యుడు ఉద్యమించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన కోరారు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శాఖ నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతాయి ఈ మహాసభలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని చెప్పినప్పటికీ దాని యొక్క విధి విధానాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని ఈ నియోజకవర్గంలో అధికభాగం 100 ఎకరాల ప్రభుత్వ భూములు అధికార పార్టీ అన్యాయులు అనుభవిస్తున్నారు తప్ప ఏ ఒక్క పేదవాడికి గాని వ్యవసాయ కూలి గాని దళితులకు గాని భూములు ఇచ్చిన దాఖలాలు లేవని బద్వేల్ మండలంలో కొన్ని గ్రామాలలో పట్టాలు ఇచ్చి కూడా లబ్ధిదారులకు చూపించండి పరిస్థితి ఉందని %జూ%అందుకే గ్రామీణ ప్రాంతాల లో నివసించే ప్రతి పేదవాడికి అన్ని సౌకర్యాలు దక్కేంతవరకు అవిశ్రాంత పోరాటం సిపిఐ చేస్తుందని ఓ 16 సంవత్సరాల తర్వాత కార్మిక కర్షక ఉద్యమాలకు వేదికగా ఉన్న బద్వేలులో జూలై 22 నుంచి 24 వరకు జరుగుతున్న కడప జిల్లా 25వ మహాసభలను జయప్రదం చేయాలని ఇప్పటినుంచే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కరపత్రాల పంపిణీ వాల్ రైటింగ్ రాయించాలని ఆయన కోరారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు నాగరాజు మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ స్థానిక కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి తిరుమల కృప వెంకటేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విభిన్న ప్రతిభావంతులు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలి ..

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక సోమవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా రూ.2.88 లక్షల విలువగల ల్యాప్ ట్యాప్ లను ఉచితంగా అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులైన ఎనిమిది మంది ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ రెగ్యులర్ కోర్స్ లు చదువుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులకు విద్యా మరియు సాంకేతికతను చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ద్వారా ల్యాప్ టాప్ లను అందజేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా దివ్యాంగులకు విద్యా మరియు సాంకేతికతను అందుబాటులోకి తేవటం జరుగుతుందన్నారు. ఈ ల్యాప్టాప్ లు వారికి విద్యను అభ్యసించుటలో నైపుణ్యాన్ని పెంచుకోవడంతో పాటు సమాజంలో మరింత చురుకుగా పాల్గొనుటకు సహాయపడతాయని అన్నారు. సామాజిక సమానత్వ దిశగా దివ్యాంగులు కూడా సమాన అవకాశాలు పొంది తమ జీవితాలను మెరుగుపరుచు కోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు దేనిలోనూ తక్కువ కాదని వారి యొక్క ప్రతిభను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, పాల్గొన్నారు.

# యోగా చేయండి - శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందండి



## -టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో 5200 మందిచే యోగాభ్యాసనాలు

## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్


నంద్యాల ప్రతినిధి. జూన్ 16 . (నంది పత్రిక ):రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలను ఆచరించి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పొందాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా పాల్గొని యోగాసనాలు వేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పండుగ వాతావరణంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5200 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించడం, ఏకాగ్రతను పెంచడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. అమరావతి రాజధాని శంకుస్థాపనకు ప్రధానమంత్రి వచ్చిన సందర్భంలో జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ సందరాన్నీ పురస్కరించుకొని యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వయసు సహకరించకపోయిన ఆరోగ్యం కోసం తాను ప్రతిరోజు నడకతో పాటు స్కిప్పింగ్ చేసే అలవాటు వుండేదన్నారు. కడుపునిండా తిని యోగా చేస్తే ఏం ప్రయోజనం వుండదని, శ్రద్ధ ఆసక్తిని ఉంటేనే యోగా చేయగలుగుతామన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి మనిషి తన జీవన శైలిలో యోగాను నిత్యం అలవరచుకుంటే సంపూర? ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు అన్ని గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర? ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా దాదాపు 7.6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు నమోదు అయ్యారని ఎందుకోసం ప్రతి గ్రామ, వార్డు అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం చేపట్టేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించామని కలెక్టర్ తెలిపారు. యోగా చేయడం వల్ల కుటుంబాన్ని కార్యాలయాన్ని సమతుల్యం చేస్తూ ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా పనిచేసేందుకు ఉపకరిస్తుందన్నారు. ప్రస్తుతం చేసిన యోగ ప్రోటోకాల్ ప్రతినిత్యం ఆచరించాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ప్రభుత్వం నెలరోజుల పాటు యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని... ఈ మేరకు ఉద్యోగులందరూ నిత్యము యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడానికి సహకరించిన హెల్త్ ఆయుష్ శాఖలను, రామచంద్ర మిషన్ సభ్యులు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ అందరితో కలిసి యోగా చేయడం వల్ల మానసిక ఉత్తేజితంగా ఉందని.. ప్రతినిత్యం అలవరచుకుంటే శరీరారోగ్యం బాగుంటుందన్నారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 5 కోట్ల మందిచే యోగభ్యాసనాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని



పలు పర్యాటక ప్రాంతాలైన శ్రీశైలం, మహానంది, బెలూం గుహలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా అహోబిలం, పచ్చర్లలో కూడా యోగ కార్యక్రమాలు చేయాల్సి ఉందన్నారు. యోగ అనేది మానవ జీవనశైలిలో భాగం చేసుకోవాలన్నారు. జిల్లాలో యోగ పట్ల ఆసక్తి ఉండి నమోదు చేసుకున్న 7.60 లక్షల మందికి 380 మాస్టర్ ట్రైనర్స్, 4900 ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్థ చక్రాసనం, శలభాసనము, ఉష్టాసనం, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



# సజ్జల రామకృష్ణారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి



అమరావతి. జూన్ 16 . (నంది పత్రిక ):వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పొలిటికల్ అడవైజరి కమిటీ కో- ఆర్డినేటర్, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృషా?రెడ్డి 67 వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి లోని కేంద్ర కార్యాలయంలో సజ్జలను లబ్బి వెంకట స్వామి కలసి శాలువాతో సన్మానించారు. ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అని లబ్బి వెంకట స్వామి ఆకాంక్షించారు. సజ్జల రాజకీయ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అవసరం అని లబ్బి కొనియాడారు

# తెలంగాణకు మరో 7 కొత్త నవోదయ విద్యాలయాలు మంజూరు

తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రానికి కొత్తగా మరో ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను (జేఎన్వీ) మంజూరు చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను సోమవారం జారీ చేసింది. గత ఏడాది డిసెంబర్లోనే ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ, ఇప్పుడు పరిపాలనాపరమైన అనుమతులు ఖరారయ్యాయి. ఈ నిర?యంతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య మరింత మంది విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి అందుబాటులోకి రానుంది.

# ఈనెల 16 నుండి 31 వరకు అతిసార వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## 'స్టాప్ డయేరియా కాంపెయిన్' పోస్టర్ ను విడుదల జేసిన జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి

**ఏలూరు చీఫ్ బ్యూరో , జూన్, 16 నంది పత్రిక :** అతిసార వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈనెల 16వ తేదీ నుండి జులై, 31 వ తేదీ వరకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం 'స్టాప్ డయేరియా కాంపెయిన్' పై ముద్రించిన గోడపత్రికను జేసీ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందరరేగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో కలుషిత నీటి కారణంగా అతిసార వ్యాధి ప్రబలే అవకాశం ఉందని, దీని కారణంగా జిల్లాలో ఎటువంటి మరణాలు ముఖ్యంగా 5 సంవత్సరంలోపు వయస్సు కల పిల్లలు మరణాలు సంబంవించకుండా నివారించాలన్నది జిల్లా యంత్రాంగం లక్ష్యమన్నారు. ఈ లక్ష్యసాధన దిశగా అధికారులందరూ పనిచేయాలన్నారు. జిల్లాలోని గ్రామ, పట్టణ ప్రాంతాలలోని 1822 మంది ఆశా కార్యకర్తలు, 605 మంది ఏఎన్ ఎం లు, 463 మంది ఎం.ఎల్. హెచ్. పి లు ఇంటింటికి సర్వే నిర్వహించి 5 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన లక్షా 44 వేళా 422 మంది పిల్లలకు రెండు ఓ.ఆర్. ఎస్. ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అతిసార వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు తీసుకోవడం తోపాటు, అతిసార వ్యాధి సోకితే తీసుకోవలసిన జాగ్రత్తలపై తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అతిసార వ్యాధి నివారణపై ప్రచురించిన పోస్టర్ ను అన్ని ప్రధాన కూడళ్లలో ప్రదర్శించాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది వారి పరిధిలో పోషకాహార లోపం, డయేరియా తో బాధపడుతున్నవారి వివరాలను దగ్గరలోని ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి , వారికి చికిత్స అందించేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేలా పట్టణ ,గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, డయేరియా కేసులు, అంటువ్యాధులు ప్రబలినవారు తీసుకోవలసిన చర్యలను గురించి 9912341488 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, జిల్లా ఇమ్యునైజేషన్ ఇంచార్జ్ అధికారి డా. రాజీవ్, ప్రభృతులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 16నంది పత్రిక** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 43 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 12 మంది తమ సమస్యలు తెలుపగా, 31 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. కాగా తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు ఆదిలక్ష్మీ, కుడితి సుబ్రమణ్యం కోరారు. నగరంలోని కుమ్మరి తోపు నందు అదనంగా పబ్లిక్ ట్యాప్ ఏర్పాటు చేయాలని, సంజయ్ గాంధీ కాలనిలో ఓ మహిళ అక్రమ నిర్మాణం చేపట్టి హాస్టల్ నిర్వహిస్తున్నారు ఆక్రమణలు తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద కాలువలు శుభ్రం చేయించాలని, కరకంబాడి డి మార్ట్ పక్కనున్న ప్రాంతంలో వేర్వేరు పేర్ల మీద బిల్లులు వస్తున్నాయి ఒకే పేరు మీద వచ్చేలా చూడాలని, రైల్వేకాలనిలో తవ్వి వదిలేసిన కాలువలు పూడ్చాలని, గిరిజన కళాశాలకు యుడిఎస్ కనెక్షన్ ఇప్పించాలని, పి.హెచ్ వర్కర్ గా పనిచేస్తూ నా భర్త మరణించాడని, తనకు ఉద్యోగం ఇప్పించాలని వనజ అనే మహిళ కోరారని, తనకు ఆస్తి లేకున్నా ఆన్లైన్ లో చూపించడం వలన తనకు పింఛన్ రావడం లేదు సరి చేయించాలని, జర్నలిస్ట్ కాలనిలో కుక్కల బెడద తగ్గేలా చూడాలని, తెలుగు తల్లి విగ్రహం కు కలశం ఏర్పాటు చేయాలని, బస్టాండ్ సమీపంలోని రోడ్లలో గుంతలు పూడ్చాలని, సత్యనారాయణ పురం వద్ద వేసిన కొత్త రోడ్డు నందు నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, కాటన్ మిల్లు నుండి రైల్వే గేట్ వరకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునిక ృష?, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, డీసీపీ మహాపాత్ర, దేవి కుమారి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలి



### -జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి

**ఏలూరు చీఫ్ బ్యూరో , జూన్, 16: నంది పత్రిక** పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ వారి తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, డీఆర్డీఏ పీడీ అర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కె.భాస్కర్, దేవకిదేవి, వినతులు స్వీకరించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. నిబంధనల మేర ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారుడికి తెలియ జేయాలన్నారు. ఈ సందరరేగా వచ్చిన అర్జీలలో వచ్చిన కొన్ని... జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట కు చెందిన రాచర్ల విజయకుమారి తన దరఖాస్తులో షెక్ మస్తాన్ అనే వ్యక్తి తనకు కువైట్ లో ఉద్యోగం ఇస్తానని చెప్పి 2. 50 లక్షల రూపాయలు తీసుకున్నాడని, ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదని చెప్పారు.ఏలూరు పడమరవీధికి చెందిన కొలపల్లి జయరామచందు తన దరఖాస్తులో తన గృహం పక్కన శిధిలావస్థలో ఉన్న గృహం ఉన్నదని , పిచ్చిమొక్కలు మొలిచి పాములకు ఆవాసంగా మారిందని, పరిసర గృహాలోకి పాములు వచ్చుచున్న కారణంగా వారు భయభ్రాంతులు గురవుతున్నారని, తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. దెందులూరు మండలం కొవ్వలి కి చెందిన గొరిపర్తి కొండలరావు తన దరఖాస్తులో తనకు టెంపరరీ సదరం సర్టిఫికెట్ జారీ చేసారని, పర్మినెంట్ సర్టిఫికెట్ జారీ చేసి సామజిక పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. పెదవేగికి చెందిన తొంటా తాతయ్య తన అర్జీలో పెదవేగి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని, టాయిలెట్ సౌకర్యం కల్పించాల్సిందిగా కోరారు. పెదవేగికి చెందిన బొల్లికొండ శ్రీనివాసరావు తన అర్జీలో పెదవేగి పి హెచ్ సి ఆవరణలో ఉన్న భూమి సుమారు 60 సెంట్లు ఆక్రమణలకు గురి అయిందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ద ృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఉంగుటూరు మండలం ఎర్రమిల్లిపాడు గ్రామానికి చెందిన చిలుకూరి సాయిబాబు తన అర్జీలో తనకు గున్నంపల్లిలో తనకు గల 17 సెంట్లు, 83 సెంట్ల భూములకు సర్వే చేసి ఆన్లైన్ చేయవలసిందిగా కోరారు.

లింగపాలెం మండలం ధర్మాజీగూడెం నకు చెందిన గారపాటి వెంకట సుబ్బారావు తాను పక్షవాతంతో బాధపడుతున్నానని, తనకు ప్రస్తుతం వ ృద్ధాప్యపు పెన్షన్ 4 వేల రూపాయలు వస్తున్నదని, సదరం సర్టిటిఫికేట్ జారీ చేసి, దీరకాలిక రోగులకు మంజూరు చేసే పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు. పెదవేగి మండలం కూచింపూడి గ్రామానికి చెందిన నిటా' క ృష? తన అర్జీలో తన తండ్రి వైమానికదళంలో పనిచేసిన సమయంలో 5 ఎకరాలు ప్రభుత్వం మంజూరు చేసిందని, సదరు పొలమును సర్వే చేసి ఆన్లైన్ చేయవలసిందిగా కోరారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమానికి 114 ఫిర్యాదులు

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం
### -ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి... అధికారులను ఆదేశించిన ఎస్పీ
### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైమ్. జూన్ 16 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ ఫిర్యాదిదారుల నుంచి 114 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలని , నిరి?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు,కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా %ూ.+.=.ూ% ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# రుద్రవరం మండలంలో నేటి పొలం పిలుస్తోంది

## ఖరీఫ్ 2025-26 పొలం పిలుస్తోంది కార్యక్రమ షెడ్యూల్ విడుదల

**రుద్రవరం ప్రతినిధి జూన్ 16 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా, రుద్రవరం మండలంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ఖరీఫ్ సీజన్ 2025-26 కోసం విస్తృతంగా అమలు చేయనున్నారు. వ్యవసాయ సంవత్సరంలో భాగంగా జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల్లో ఈ కార్యక్రమం రైతులను నేరుగా పొలాల్లో కలిసి వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు అందించే లక్ష్యంతో రూపొందించబడిందనీ మండల వ్యవసాయ అధికారి జి. సుమతి తెలిపారు. నేటి నుండి అనగా జూన్ 17, 2025 నుండి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. కింద ఇవ్వబడిన తేదీలు, గ్రామాల వివరాలతో కూడిన పూర్తి షెడ్యూల్ జూన్ 17, 2025: ఉదయం కె.కొత్తూరు (కొటకొండ రైతు సేవా కేంద్రంలో), మధ్యాహ్నం చెంచుగూడెం (కొటకొండ రైతు సేవా కేంద్రంలో) గ్రామాల్లో, జూన్ 18 ఉదయం కొటకొండ, మధ్యాహ్నం పెద్దాకంబలూరు గ్రామాల్లో, జూన్ 24 ఉదయం కొట్టాల, మధ్యాహ్నం శ్రీరంగపురం గ్రామాల్లో, జూన్ 25, ఉదయం బీరవోలు, మధ్యాహ్నం ఎల్లవత్తుల గ్రామాల్లో, జూలై 1 ఉదయం అప్పనపల్లె, మధ్యాహ్నం చిన్నకంబలూరు, జూలై 2 ఉదయం కొండమాయపల్లె, మధ్యాహ్నం బి.నాగిరెడ్డిపల్లె, జూలై 8 ఉదయం పెరూరు, మధ్యాహ్నం ఎర్రగూడిదిన్నె, జూలై 9 ఉదయం చిలకలూరు, మధ్యాహ్నం చందలూరు, జూలై 15 ఉదయం నక్కలదిన్నె, మధ్యాహ్నం మండలూరు, జూలై 16 ఉదయం నల్లవాగుపల్లె, మధ్యాహ్నం ముత్తలూరు, జూలై 22, ఉదయం తిప్పారెడ్డిపల్లె, మధ్యాహ్నం నరసాపురం, జూలై 23 ఉదయం తిమ్మనపల్లె, మధ్యాహ్నం ఆలమూరు, జూలై 29, ఉదయం ముకుందపురం, మధ్యాహ్నం చిత్రేనిపల్లె, జూలై 30 ఉదయం హరినాగరం, మధ్యాహ్నం తాండ (తిమ్మనపల్లె), ఆగస్టు 5, ఉదయం




ఆర్.కొత్తపల్లె, మధ్యాహ్నం ఆర్.నాగులవరం, ఆగస్టు 6, ఉదయం టి.లింగందిన్నె, మధ్యాహ్నం రుద్రవరం లో, ఆగస్టు 12 ఉదయం కే.కొత్తూరు (కొటకొండ ), మధ్యాహ్నం చెంచుగూడెం (కొటకొండ), ఆగస్టు 13 ఉదయం కొటకొండ, మధ్యాహ్నం పెద్దాకంబలూరు గ్రామాల్లో, ఆగస్టు 19, ఉదయం ఢీ. కొట్టాల, మధ్యాహ్నం శ్రీరంగపురం గ్రామాల్లో, ఆగస్టు 20 ఉదయం బీరవోలు, మధ్యాహ్నం ఎల్లవత్తుల గ్రామాల్లో, ఆగస్టు 26, ఉదయం అప్పనపల్లె, మధ్యాహ్నం చిన్నకంబలూరు గ్రామాల్లో, ఆగస్టు 28 ఉదయం కొండమాయపల్లె, మధ్యాహ్నం బి.నాగిరెడ్డిపల్లె గ్రామాల్లో, సెప్టెంబర్ ఉదయం పెరూరు, మధ్యాహ్నం ఎర్రగూడిదిన్నె గ్రామాల్లో, సెప్టెంబర్ 3, ఉదయం చిలకలూరు, మధ్యాహ్నం చందలూరు గ్రామాల్లో, సెప్టెంబర్ 9, ఉదయం నక్కలదిన్నె, మధ్యాహ్నం మందలూరు గ్రామాల్లో, సెప్టెంబర్ 10, ఉదయం నల్లవాగుపల్లె, మధ్యాహ్నం ముత్తలూరు గ్రామాల్లో, సెప్టెంబర్ 16, ఉదయం తిప్పారెడ్డిపల్లె, మధ్యాహ్నం నరసాపురం గ్రామాల్లో, సెప్టెంబర్ 17 ఉదయం తిమ్మనపల్లె, మధ్యాహ్నం ఆలమూరు గ్రామాల్లో, సెప్టెంబర్ 23, ఉదయం ముకుందపురం, మధ్యాహ్నం చిత్రేనిపల్లె గ్రామాల్లో, సెప్టెంబర్ 24 ఉదయం హరినాగరం, మధ్యాహ్నం తాండ (తిమ్మనపల్లె) గ్రామాల్లో, అక్టోబర్ 1 ఉదయం ఆర్.కొత్తపల్లె, మధ్యాహ్నం ఆర్.నాగులవరం గ్రామాల్లో, అక్టోబర్ 3 ఉదయం టీ.లింగందిన్నె, మధ్యాహ్నం రుద్రవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో నేరుగా సంభాషించి, తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉంది. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# ఆళ్లగడ్డలో పబ్లిక్ గ్రీవెన్స్...




**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 16 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. 10 మంది లబ్ధిదారులు భూ, ఆన్లైన్ సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా నిర్వహించిన వీడియో కానారేన్సో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు.

# జూన్ 19న భీమవరంలో రాష్ట్రస్థాయి సన్నద్ధత సామూహిక యోగా కార్యక్రమం ..



### బివి రాజు కళాశాలలో ఏర్పాట్లు పరిశీలన
### హాజరుకానున్న 5వేల మంది అథ్లెటిక్స్, స్పోర్ట్స్ పర్సన్స్, యువత, తదితరులు..
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో : జూన్ 16, నంది పత్రిక** యోగాంధ్ర కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతీ జిల్లాకు ఒక థీమ్ను ప్రభుత్వం నిర?యించిందని, దీనిలో భాగంగా ఈ నెల 19వ తేదీన భీమవరం విష? కాలేజీ ప్రాంగణం నందు సుమారు 5వేల మంది అథ్లెటిక్స్, స్పోర్ట్స్ పర్సన్స్, యువత యోగా ప్రదర్శన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు నెల 19వ తేదీన భీమవరం విష? కాలేజీ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి సన్నద్ధత సామూహిక యోగా కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం భీమవరం విష? కాలేజీ ప్రాంగణంలోని నాలుగు ప్రాంతాలను పరిశీలించి, వాటిలో చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీచేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా గత నెల 21 నుంచి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. యోగా ప్రాశస్త్యాన్ని వివరించడం, దీనివల్ల కలిగే ప్రయోజనాలకు పెద్ద ఎత్తున ప్రచారం చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విష? కాలేజీ ప్రాంగణంలోని నాలుగు ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమానికి అధికారులు భారీ ఏర్పాట్లకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు అవుతారన్నారు. ఏర్పాట్లు పరిశీలన సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి ఏవి అప్పారావు, జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు, తహసిల్దార్ బాబు రాంబాబు, సహాయం మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాధ రావు, టౌన్ సర్వేయర్ ఎస్.రమాబాయి, డి ఎస్ డబ్ల్యూ ఓ , విష? కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ.ఆర్.కే రాజు, ఉమెన్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటరామరాజు, కోఆర్డినేటర్ ఎం.రమేష్ కుమార్, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లైజనింగ్ మేనేజర్ జి ఎల్ వి క ృష?ంరాజు, కన్స్ట్రక్షన్ ఇంజనీర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వచ్చిన మండల ఎఓను కలిసిన ఎపి రైతు సంఘం.



**బేతంచెర్ల 16 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారిగా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం పదవీ భాద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వ్యవసాయ అధికారిగా పని చేసిన జి.కిరణ్ కుమార్ బదిలీపై ఎమ్మిగనూరుకు బదిలీ అయ్యారు.కర్నూలు జిల్లా గూడూరు నుండి, బేతంచెర్ల మండలంనకు బదిలీపై వచ్చిన విజయ కుమార్ రెడ్డి సోమవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. లంక సుబ్బ రాయుడు మండల వ్యవసాయ అధికారి విజయ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల రైతు సంఘం నాయకులు బి.మధు సూదన్,సి.శ్రీనివాసులు, సురేష్,జి.వేణుగోపాల్,బి.యస్వంత్ మరియు ఎఈ.ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాలపట్ల యువతలో చైతన్యం రావాలి



- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం
- యోగాభ్యసనకు రోజూ కొంత సమయాన్ని కేటాయించాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక** యువత నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతర యోగా ఎంతో దోహదపడుతుందని, శారీరక, మానసిక ఉల్లాసానికి యోగాసనాలు ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని జిల్లా రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జీవితంలో యోగాను భాగం చేసుకునేలా అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా యువత నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు మానసిక ప్రశాంతత, పరిపూర?మైన ఆరోగ్యం ఎంతో అవసరమన్నారు. యోగాసనాల ద్వారానే ఇది సాధ్యపడుతుందన్న విషయాన్ని గుర్తెరిగి, ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని సూచించారు. ఒక్కో యోగాసనంలో శరీరంలోని ఒక్కో భాగాన్ని క్రియాశీలం చేసేంత శక్తి దాగిఉందన్నారు. వాటిని ఆచరించడం ద్వారా యోగాలో మాధుర్యాన్ని తెలుసుకోగలుగుతారన్నారు. ప్రజల జీవితంలో యోగాను భాగం చేయడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమన్నారు. బీపీ, మధుమేహం, కుంగుబాటు వంటి జీవనశైలి సమస్యలు దరిచేరకుండా యోగాసనాలు సహాయపడతాయన్నారు. మానవతావాదంతో అనునిత్యం శ్రమించే రెడ్‌క్రాస్ సభ్యులు, వాలంటీర్లతో కలిసి యోగాసనాలను అభ్యసించినందుకు చాలా



ఆనందంగా ఉందన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. మనిషికి మహాభాగ్యమైన ఆరోగ్యాన్ని ప్రసాదించే యోగాను నేర్పించడం కూడా ఓ గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రభుత్వ చొరవను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ జీవితంలో యోగాను తప్పనిసరిగా భాగం చేసుకొని ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా. కె.రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, యోగా ట్రైనర్ సత్యనారాయణ, యుగంధర్, రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా రక్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 16 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణం పడకండ్ల సమీపంలోని డాక్టర్ నరసింహారెడ్డి గార్డెన్స్ లో సోమవారం చిన్నారి సారెడ్డి రక్షత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా జన్మదిన వేడుకల కార్యక్రమంలో చిన్నారి అబ్బ, జేజిలు



అయిన డాక్టర్ ఎస్. నరసింహారెడ్డి, డాక్టర్ శివనాగేశ్వరమ్మ దంపతులు మనవడు రక్షత్ రెడ్డిని నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని మనసారా ఆశీర్వదించారు. వేడుకలో హాజరైన అతిధులు అందరూ కూడా చిన్నారి రక్షత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి తండ్రి డాక్టర్ యశ్వంత్ రెడ్డి, తల్లి డాక్టర్ హనీష దంపతులు తమ కుమారుడితో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్ ఎండి డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, డాక్టర్ టీఎన్ లక్ష్మిరెడ్డి, డాక్టర్ చంద్రిక, ఎమ్మెస్ నారాయణ రెడ్డి, జయచంద్ర రెడ్డి, కళ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి ని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ, కలెక్టర్

**మంత్రాలయం , జూన్ 16,** మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి విచ్చేసిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద జోషి ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా కలెక్టర్ రంజిత బాష సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరితో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు , మంత్రాలయం సిఐ రామానుజులు , ఎస్ఐ లు శివాంజుల్ , విజయకుమార్ తదితరులు ఉన్నారు.



# ఈనెల 17,18 తేదీల్లో కొల్లేరులో పర్యటించనున్నసుప్రీం సాధికారిత కమిటీ..

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**
**కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాసరావు, పత్సమట్ల ధర్మరాజు..**

**ఏలూరు చీఫ్ బ్యూరో, జూన్, 16 : నంది పత్రిక** కొల్లేరులో వాస్తవ పరిస్థితులు పరిశీలించేందు ఈనెల 17,18 తేదీల్లో జిల్లాలో సుప్రీంకోర్ట్ నియమించిన సాధికారిత కమిటీ పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం సాధికారిత కమిటీ పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా నిడమర్రు మండలం తోకలపల్లి, మండవల్లి మండలం మణుగునూరు, పూలపర్రు, కైకలూరు మండలం ఆటపాక, ఆలపాడు, కొల్లేటికోట ప్రాంతాలలో కలెక్టర్ వెట్రిసెల్వి పర్యటించారు. వీరితో పాటు కైకలూరు శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాసరావు, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు , పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరుకు సంబంధించి సుప్రీం సాధికారిత కమిటీ ఈనెల 17,18 తేదీల్లో కొల్లేరులోని కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేయనున్నట్లు తెలిపారు. మానవీయత కోణంలో కొల్లేరులో ఎన్ని నివాసిత ప్రాంతాలు ఉన్నాయి, జిరాయితీ భూములు, డి.ఫారం పట్టా భూములు ఏమున్నాయి, 2006 సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఎలా అమలు చేశారనే సంబంధిత 4 అంశాలను కమిటీ పరిశీలించనున్నదన్నారు. దీనికి సంబంధించి మంగళ, బుధ వారాల్లో సాధికారిత కమిటీ పర్యటించే ప్రాంతాల ప్లాన్ ను తయారు చేసేందుకు ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందన్నారు. రెండు రోజుల పర్యటన అనంతరం బుధవారం ఏలూరు కలెక్టరేట్ లో కొల్లేరుకు సంబంధించిన వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు మండలంలోని కొల్లేరు వాసులు కూడా తమ సమస్యలను అందజేయవచ్చన్నారు. కైకలూరు శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ వేత్తలు, కొల్లేరులో కొన్ని వందల సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ప్రజలు వారి అవసరాలు, వారి సమస్యలు , జిరాయితీ భూములకు సంబంధించి పరిశీలనకోసం సుప్రీం సాధికారిత కమిటీ జిల్లాలో పర్యటించనున్నదన్నారు. కొల్లేరులో వాస్తవ పరిస్థితులు పరిశీలించి మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరఫున, కొంతమంది ప్రైవేట్ రైతులు కూడా అర్జీని పెట్టుకోవడం జరిగిందన్నారు. 2006లో కొల్లేరులో చేపల చెరువులు కొట్టిన పరిస్థితి, ప్రజల జీవనవిధానం వారి ఇబ్బందులను జిరాయితీ భూముల వివరాలను కమిటీ మంగళవారం నిడమర్రు ప్రాంతంలో జిరాయితీ భూములను, బుధవారం కైకలూరు ప్రాంతంలోని ఆటపాక, కొల్లేటికోట లో పర్యటించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తర తరాల నుంచి జీవిస్తున్న కొల్లేరు ప్రజలు తమ వినతులను



కమిటీకి సమర్పిస్తారన్నారు. అనంతరం కమిటీ పైడిచింతలపాడు మీదుగా ఏలూరుచేరుకుంటుందన్నారు. అయితే ఈ పర్యటనలో కొన్ని మార్పులు కూడా ఉండవచ్చని వాటిని తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్ట్ నియమించిన సాధికారిత కమిటీ మంగళవారం నిడమర్రులో పర్యటిస్తుందని, కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలు, కొల్లేరు పరిరక్షణ, తదితర అంశాలను కమిటీ ద ృష్టికి ప్రజలు తీసుకువస్తారన్నారు. కూటమి ప్రభుత్వం కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణతోపాటు, ప్రజల సంక్షేమాన్ని కూడా ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. కమిటీ ఏలూరులో సమావేశం సమయంలో ఉంగుటూరు నియోజకవర్గంలోని కొల్లేరు ప్రాంత ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తారని చెప్పారు. వీరివెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఎఫ్ఓ (వైల్డ్ లైఫ్) బి. విజయ, తదితరులు ఉన్నారు.

# యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**ఈనెల 18వ తేదీన గండికోటలో యోగా కార్యక్రమం**

**వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో ,జూన్ 16: నంది పత్రిక** గండికోట లోయ వద్ద ఈ నెల 18 తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ హాలులో అర్జీలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని అన్నారు.యోగాంధ్ర- 2025 మాసోత్సవాల్లో భాగంగా జూన్ 18వ తేదీన గండికోట లోయ వద్ద ఉదయం 6 గం నుండి 8 గం ల మధ్య నిర్వహించే యోగాంధ్రా కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని అధికారులను



ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవ్వాలని సూచించారు. అలాగే జమ్మలమడుగు నియోజకవర్గం మండలాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరూ హాజరు కావాలన్నారు. అలాగే అధిక సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు జూన్ 21వ తేదీన జరగబోయే యోగాంధ్ర కార్యక్రమానికి ఎనిమిది లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. జూన్ 20వ తేదీ వరకు సమయం ఉన్నందున రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తే పోరాటాలతోనే సమాధానం చెపుతాం

**బేతంచెర్ల జూన్ 16 (నంది పత్రిక,)....**అసత్య ఆరోపణలు చేసినంత మాత్రాన, విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. అసత్య ఆరోపణలు చేసిన ప్రవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని సిఐ.వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేసిన ఎఐఎస్ఎఫ్ ఎఐవైఎఫ్, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు. అసత్య ఆరోపణలు చేసిన ఎపిపియుఎస్ఎంఎ నాయకులు తక్షణమే క్షమాపణ చెప్పాలి. ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్.ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకొని, పేద,మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకువిద్యనుఅందుబాటులో ఉంచాలని ప్రశ్నించిన, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుని పై,అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రతాప్ హెచ్చరించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన విద్యా వ్యాపారం చేస్తున్న, శ్రీవాణి పాఠశాల యందు అక్రమంగా అమ్ముతున్న బుక్స్ ను బయట ప్రదర్శించి నిరసన తెలియజేశారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకోవడంతో,పోలీస్ స్టేషన్‌కు వెళ్లి,అసత్య ఆరోపణలు చేసిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ఎపిపియుఎస్ఎంఎ జిల్లా, స్థానిక మండల నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, భాస్కర్, హుస్సేన్ భాష, వెంకట రాముడు, దస్తగిరి, సుబ్బయ్య, బాల మద్దిలేటి, విజయ నాగరాజు, గోవిందరెడ్డి, ఉత్తేజ్, రాజేష్, వలి, రవి, డోన్ యూనిట్ మధుసూదన్,రాజేష్, నాగేంద్ర మరియు ప్రైవేట్ విద్యా సంస్థలపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఐ వెంకటేశ్వరరావుకు తెలిపారు. ఎంఈఓ సోమశేఖర్ విద్యార్థి నాయకులు ఫిర్యాదు చేశారు.నలుగురికి ఉపాధి




కల్పించే ప్రైవేట్ పాఠశాలలు అంటే,మాకు గౌరవం ఉందని, విద్యను వ్యాపారం చేసి అంగట్లో సరుకుగా మార్చి, ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్ విద్యా మాఫియాగా ఏర్పడి,విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుతో బుక్స్, వ్యాపారాల పేరుతో దోపిడీ చేసే వారికి మాత్రమే,మేము వ్యతిరేకం అని అన్నారు, అక్రమ విద్యా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ను ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకుని పై, అసత్య ఆరోపణలు చేస్తూ, తప్పుడు ఫిర్యాదులు చేసే ముందు, సుదీరె పోరాట చరిత్ర కలిగి, నిరంతరం విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్మించి, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని, అక్రమ కేసులను, జైళ్ళను సైతం లెక్కచేయకుండా నిరంతరం విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా, విద్య ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడే అఖిల భారత విద్యార్థి సమాఖ్య చరిత్ర తెలుసుకొని మాట్లాడితే,మీకు మీ స్థాయికి తగిన గౌరవం ఉంటుందని సూచించారు. పేద విద్యార్థులకు చేయూత అందించి, నామ మాత్రపు ఫీజులు తీసుకుని, తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు అండగా ఉండి, సహకరించి విద్యను అందించే యాజమాన్యాలంటే మాకు, మా ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి అమితమైన గౌరవం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు మల్లిఖార్జున, రోహిత్, అస్లాం, మండల ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు ఎల్లక ృష?, మధు, ప్రదీప్, సాయి, రాజవంశీ, రాజారమేష్, గణేష్, ఆదిత్య, నాగరాజు, యువరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిరివెళ్ల తాసిల్దారుగా విజయశ్రీ

**(నంది పత్రిక)** సిరివెళ్ల మండల తాసిల్దార్ గా విజయ శ్రీ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు కర్నూల్ నుండి సిరివెళ్ళకు బదిలీపై వచ్చిన ఆమెకు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్, ఆర్. ఐ.సి . హెచ్ రాఘవేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశమై సిరివెళ్ల మండల భౌగోళిక




పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న తాసిల్దార్ పుష్పకుమారి ఆర్డిఓ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బదిలీపై వెళ్లడంతో సిరివెళ్ల తాసిల్దారుగా విజయశ్రీ బాధ్యతలు చేపట్టారు.

# వానాల గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**25 మద్యం క్వార్టర్ బాటిళ్లు, 09 మోటార్ సైకిళ్ళు స్వాధీనం**

**పాములపాడు జూన్ 16 (నంది పత్రిక):-** నంద్యాల జిల్లా ఎస్పీ-అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్. రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు సబ్-ఇన్స్పెక్టర్- కె.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి పాములపాడు మండలంలోని, వానాల గ్రామంలో నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సంధరరేగా ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని, అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బ ృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి, అక్రమ మద్యం 25 క్వార్టర్ బాటిళ్లను, మరియు సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుళ్లు ఏ.ఖాజా, జె.యాగంటి, శివ కుమార్, టావేశ్వరుడు, రసూల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# ప్రజా సమస్యలను వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించండి



- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ఫీడ్ బ్యాక్ ను సేకరించండి
- నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జూన్ 16 . (నంది పత్రిక ):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి వేగవంతంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అనంతరం పలు అంశాలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూసర్వేకు సంబంధించి 292 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్నాయని సంబంధిత దరఖాస్తులను గ్రామాల వారీగా గ్రామ సర్వేయర్లకు పంపి వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని లాండెడ్ సర్వే ల్యాండ్ అండ్ సర్వే ఏడిని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి 1131 దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్నాయని త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్డీవోలు తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను పూర్తి చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 20వేల పరిష్కరించిన ఫిర్యాదులపై ఫీడ్ బ్యాక్ ను సేకరించాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని, మన మిత్రకు సంబంధించి ఇంకా 11వేల మందిని నమోదు చేయాలన్నారు. జియో ట్యాగింగ్ కు సంబంధించి ఇంకా 683 సర్వీసులు పెండింగ్ ఉన్నాయని, అదే విధంగా ఈ-కెవైసి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



# పేదలకు మేలు చేయడమే వికసిత్ భారత్ లక్ష్యం

### రైతే దేశానికి మూల స్తంభం" అని నమ్మిన మోడీ ప్రభుత్వం- విజయవాడ, తిరుపతి, వైజాగ్ విమానాశ్రయాలు అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి

**పాములపాడు జూన్ 16 (నంది పత్రిక)-** దేశంలో పేదలకు మేలు చేయడమే వికసిత్ భారత్ లక్ష్యం అని బీజేపీ మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా బిజెపి డాక్టర్ అభిరుచి మధు ఆదేశాలతో మండలంలో పత్రికా సమావేశం మరియు వికసిత్ భారత్ సంకల్ప సభ, వికసిక్ భారత్ కోసం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందరరేగా దేశ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి, రాబోయే కాలంలో నరేంద్ర మోడీ సుపరిపాలన గురించి ఇంటింటి తిరిగి ప్రజలను అవగాహన పరచడం జరిగింది. కేంద్ర పథకాలైన 39.7 లక్షల పల్లె గ ృహాలకు తాగునీటి పథకం,43.5 లక్షల మరుగుదొడ్లు, 4.93 లక్షల మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లు, సింహాచలం, శ్రీశైలం, అమరావతి ప్రసాద్ పథకంతో దేవాలయ అభివ ృద్ధి, గిరిజన మ్యూజియం, లంబసింగి, 13 ఏకలవ్య మోడల్ స్కూల్, ఉప్పాడి నుండి వోడరేవు దాకా 8 ఫిషింగ్ హార్బర్లు, సాగరమాల కింద 14 ప్రాజెక్టులు, భోగాపురం ఎయిర్పోర్ట్ కు గ్రీన్ సిగ్నల్, జన్ ధన్ ఖాతా, సుకన్య సమ ృద్ధి, 9.73 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ. 27.303 లక్షలు విడుదల, రూ. 2420 కోట్లతో స్కూలుకు మూలుక సదుపాయాలు, విశాఖలో నేషనల్ మెడికల్ పార్క్, విశాఖకు రైల్వే జోన్, 2 వందే భారత్, ఎక్స్ ప్రెస్ హైవేలు, 8744



కి.మీ జాతీయ రహదారులు, ఈ నామ్ తో 33 మార్కెట్ డిజిటల్, లక్ష ఏపీ రైతులకు ప్రతి ఏడాది రూ. 6వేలు పెట్టుబడి సాయం, 2.68 కోట్ల మందికి ఉచిత ధాన్య పంపిణీ, రైతే దేశానికి మూల స్తంభం అని నమ్మిన మోడీ ప్రభుత్వంమని ప్రజలకు అవగాహన పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి వైస్ ప్రెసిడెంట్ లింగాల గోపాలయ్య, బిజెపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నాగలింగమయ్య, బాలస్వామి, ఆరోగ్య స్వామి మరియు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేపు పారిశుద్ధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శన

### జిల్లా నుండి హాజరుకానున్న 5 వేల మంది

### ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు నంది పత్రిక....** యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా మంగళవారం 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. సోమవారం ఇందుకు సంబంధించి ఔట్ డోర్ స్టేడియం మైదానంలో ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గత నెల రోజులుగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలు నిర్వహించామని, అనేక వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి యోగా ఆసనాల శిక్షణను ఇచ్చామన్నారు. మంగళవారం ఔట్ డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో సాముహిక యోగా ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి పారిశుద్ధ్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారని చెప్పారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, నగర ప్రజలు సైతం హాజరు కావాలని కమిషనర్ కోరారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, గిరిరాజ్, నరేష్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణమును పరిరక్షిద్దాం- బిజెపి.



**బేతంచెర్ల జూన్ 16 ( నందిపత్రిక ).** బిజెపి కిసాన్ యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం శ్రీ క ృష? మందిర ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు ఒక మొక్క నాటలని, మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు నిచ్చారని వారన్నారు. మొక్కలను నాటి, వాటిని పెంచడం వల్ల, పర్యావరణమును పరి రక్షించిన వాళ్ళ మవుతామని అన్నారు. మనదేశాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు దేశ ప్రజలందరికీసుపరిపాలనను అందించిందన్నారు. కేంద్ర పథకాలలో భాగమైన మధ్యాహ్నం భోజనంను సంజీవ నగర్ ప్రాంతం,హనుమాన్ నగర్ లోగల జిల్లా పరిషత్ పాటశాలలలో, బడి పిల్లలకు భోజనంను వడ్డించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శివరామి రెడ్డి, వడ్డె బాలరాజు, నాగ మోహన్ రెడ్డి, టీచర్ శ్యామ్, మనోహర్ బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి



### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు నంది పత్రిక.....**అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు....పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు..సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్, డిఆర్డిఏ పిడి, ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 17 న కర్నూలు నగరంలో పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమం నిర్వహణ థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 న కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు వారి సిబ్బంది కూడా హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ను ఆదేశించారు..జూన్ 21 వ తేదీ ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైజాగ్ లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు..రాష్ట్రంలో జూన్ 21 వ తేదీన యోగా కార్యక్రమంలో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొననున్నారని, ఇందులో భాగంగా కర్నూలు జిల్లా నుండి దాదాపు 11 లక్షల మంది పాల్గొనేలా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు..ఈ సందరరేగా జిల్లా అంతటా అన్ని వేదికల్లో ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆయా మండలాల్లో యోగా కార్యక్రమాలు



విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓ లను ఆదేశించారు..మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లి సంబంధిత సిబ్బందితో సమీక్ష నిర్వహించుకుని గుర్తించిన వెన్యూ ప్రదేశాలలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. యోగా కు సంబంధించి నిర్వహించిన వివిధ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు..కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## నాగమల్లేశ్వర్ రెడ్డి – రుక్మిణి దంపతులకు ప్రథమ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు!



**నంది పత్రిక** సిరివెళ్ల మండలం, నందిపత్రిక సిరివెళ్ల రిపోర్టర్ నాగమల్లేశ్వర్ రెడ్డి , వారి ధర్మపత్ని రుక్మిణి వారి ప్రథమ వివాహ వార్షికోత్సవం సందరరేగా నంది పత్రిక తరఫున మా హ ృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ శుభదినం సందరరేగా, అన్నెం నాగమల్లేశ్వర్ రెడ్డి, రుక్మిణి దంపతులు నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాము.

# కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం

### ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

### కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి

### పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్

**తిరుపతి నంది పత్రిక జూన్ 16** రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా మారి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. తిరుపతి నగరంలో పిడిఎస్యు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా కె .భాస్కర్, వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య, ఎస్సార్,ఆక్స్ఫర్డ్, భాష్యం, ఎన్ఆర్ఐ లాంటి విద్యాసంస్థలు విచ్చలవిడిగా ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారు ప్రభుత్వ విద్యాను బలుపేతం చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దు చేస్తానని చెప్పి ప్రతి ఒక్క విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తానని హామీ ఇచ్చి విద్యా సంవత్సరం ప్రారంభమైన ఇప్పటివరకు రద్దు చేయలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 కొట్లా రూపాయల ఫీజులంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలని దానికి సంబంధించి జీవో నెంబర్




107,108 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కావున కూటమి ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకి సిద్ధమైతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్, జునిత్ భాష, అంకన్న, సహాయ కార్యదర్శులు జాకీర్, రాంబాబు, వీరేంద్ర ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు మానస, ధనశేఖర్, అఖండ, రమణ, షారుక్ మొదలైన వారు పాల్గొన్నారు.

## హెల్త్ యూనివర్సిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి నాయకులు....



**ప్రొద్దుటూరు నంది పత్రిక జూన్ 16** ప్రొద్దుటూరు పట్టణంలోని నాగ దస్తగిరి రెడ్డి హాస్పిటల్ నందు విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొడవటికంటి నాగరాజు వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న మెడికల్ కళాశాలలు నర్సింగ్ కళాశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ద ృష్టిలో పెట్టుకొని వారి యొక్క అభివ ృద్ధికి ప్రభుత్వ కళాశాలల అభివ ృద్ధికి క ృషి చేయాలని వారు తెలియజేశారు, ఈ సందరరేగా డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రజల కోసం తీసుకోవలసిన చర్యలపై విద్య వైద్యంలో తీసుకురావాల్సిన మార్పుల పైన నిరంతరం క ృషి చేస్తానని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నాయకులు నాయక్, వంశీ పాల్గొన్నారు...

# ఏడాది తిరగకముందే గతుకుల రోడ్డుపై అతుకులు.

**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్ల రహదారి నిర్మాణాలు నాణ్యతకు పాతర వేస్తున్నారు. రహదారి పక్కనున్న పొలాల మట్టి ఫౌండేషన్ నిర్మాణానికి వాడుతూ నాణ్యతకు విరోధకాలు ఇవ్వడంతో ఏడాది తిరగకముందే రహదారులు అతుకులు గుంతలుగా దర్శనమిస్తున్నాయి. సిరివెళ్ల మండల కేంద్రం నుండి పేరూరు వైపు వేసిన రహదారి సంవత్సరం తిరగకముందే అడుగడుగున బలమైన గోతులు పడ్డాయి గతంలో ఒకసారి గుంతలు పూడ్చి ఎందుకు ప్యాచ్ వర్క్ వేయగా తిరిగి అదే ప్యాచ్ వర్క్ లపై నేడు ప్యాచ్ వర్క్ వేస్తున్నారు. సిరివెళ్ల రుద్రవరం అల్లగడ్డ మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు రవాణా పరంగా అనుకూలంగా ఉన్న ఈ రహదారిని నిర్మించిన కాంట్రాక్టర్ కొన్ని పల్లెల్లో రోడ్డు పూర్తి చేయలేదని సమాచారం. వేసిన రోడ్డు సిరివెళ్ల నుండి చందలూరు వరకు గుంతలు గుంతలు గా మారి ప్రయాణానికి ఆటంకముగా ఇబ్బందికరంగా మారినట్లు పేరూరు, చందలూరు, చిలక లూరు, సిరివెళ్ల తదితర గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ప్రస్తుతం వేస్తున్న ప్యాచ్ వర్క్ అయిన నాణ్యత ప్రమాణాలతో వేసి కొద్ది రోజులపాటు ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండేలా జిల్లా కలెక్టర్ మరియుఇతర ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.



## బోయలకుంట్ల ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమం

**సిరివెళ్ల(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోనిబోయలకుంట్ల గ్రామం ఈ విద్యా సంవత్సరం ప్రారంభ సందరరేగా బోయలకుంట్ల గ్రామంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన స్కూల్ బ్యాగులు, యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు మరియు ఇతర విద్యా కిట్లను సిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎంపియుపి స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేశారు.. ఈ సందరరేగా విద్యార్థులకు కిట్లు అందజేస్తూ, శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ం విద్యే మన భవిష్యత్కు పునాది. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు సాగించి సమాజంలో మంచి స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు స్వప్నాలు పెద్దగా కలగాలి, వాటిని నిజం చేసుకోవడానికి క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయ బ ృందం మరియు బోయలకుంట్ల గ్రామం టిడిపి కార్యకర్తలు పలువురు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.




## రేపటి నుండి ముద్దనూరు మండలం లో పొలం పిలుస్తోంది కార్యక్రమము




**ముద్దనూరు నంది పత్రిక జూన్ 16** ప్రతి రైతుకు నూతన పద్ధతులు ఆధునిక వ్యవసాయం గురించి అవగాహన కల్పించి ఉత్తమ రైతులుగా తీర్చి దిద్దడమే పొలం పిలుస్తోంది కార్యక్రమము. మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలం లో ఖరీఫ్ సీజన్ 2025 కు సంబంధించి రేపటి నుండి మండలంలోని ఆయా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటక ృషా?రెడ్డి తెలిపారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం లో రెండు రోజుల చొప్పున ప్రతి మంగళవారం మరియు బుధవారం ఉదయం ఒక గ్రామము ,సాయంత్రం ఒక గ్రామము చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు.రేపటి నుండి మండలంలో ఉప్పలూరు మదన్నగారిపల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది అన్నారు.అలాగే ఎల్లుండి(మర్నాడు) కోనాపురం,ఆకుతోటపల్లె,గ్రామాల్లో కార్యక్రమం జరుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొం టారు. ఖరీఫ్ సీజన్ లో సాగు చేసే పంటల గురించి అవగాహన కల్పిస్తూ,సాగు లో నూతన పద్ధతు లు మరియు విత్తన శుద్ధి ,విత్తనాల ఎంపిక, ఎరువుల వాడకం,సేంద్రియ వ్యవసాయం ,పక ృతి వ్యవ సాయం గురించి అవగాహన కల్పించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదా యం వచ్చేటట్లు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు. రైతులు స్వఛ ంధముగా పాల్గొని ఆధునిక వ్యవసాయం గురించి మరియు సాగులో మెళకువలు తెలుసు కోవాలి అన్నారు.ఈకార్యక్రమంలోఆయాగ్రామాలప్రజాప్రతినిధులుకూడావిరివిగా పాల్గొ నాలని తెలిపారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 93 ఫిర్యాదులు.**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

కర్నూలు నంది ప్రత్రిక..కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) హైదరాబాద్ లోని ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో నా కుమారుడు జహీర్ భాషా కు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని కర్నూలుకు చెందిన శీలం ధరణి మోసం చేసిందని న్యాయం చేయాలని కర్నూలు, బి.క్యాంపుకు చెందిన ఆశాజహ ఫిర్యాదు చేశారు.

2) నేను డిగ్రీ చదివాను. మాధవరం గ్రామంలోని స్టీల్ ఫ్యాక్టరీ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని కోసిగి గ్రామానికి చెందిన పరుశురాముడు ఫిర్యాదు చేశారు.

3) రూ. 2 లక్షల విలువ గల వరి బస్తాలను తీసుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కర్నూలు బుధవార పేట కు చెందిన క ృష?స్వామి పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు, వాసవినగర్ కు చెందిన వెంకటలక్ష్మీ ఫిర్యాదు చేశారు.

4) జోహారాపురం ఇందిరమ్మ ఇళ్ళల్లో నా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని కర్నూలుకు చెందిన రంగారెడ్డి ఫిర్యాదు చేశారు.

5) రూ. 86 లక్షలు తీసుకొని కూరగాయల మార్కెట్



యార్డు యుకె రాఘవేంద్ర డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అడిగితే దాడి చేస్తున్నారని ఎమ్మిగనూరు కు చెందిన ఈరప్ప ఫిర్యాదు చేశారు.

6) నేను కోనుగోలు చేసిన 3 సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించుకోకుండా బంకు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నధరణి పోగుల లవ కుమార్ పై చర్యలు తీసుకోవాలని మునగాల గ్రామానికి చెందిన ఆంజనేయులు ఫిర్యాదు చేశారు.

7) మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నన్ను రాజీనామా చేసి వెళ్లిపోవాలని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం, కుందనగుర్తి గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు**



కర్నూలు నంది ప్రత్రిక..కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు కోరారు. సోమవారం ఖానా ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగ' ఆసనాల శిక్షణలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ యోగా శిక్షణ ఉచితంగా పొంది, తమ రోజువారీ జీవితంలో యోగాను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. మంగళవారం ఔట్‌డోర్ స్టేడియం మైదానంలో నిర్వహించనున్న సాముహిక యోగా ప్రదర్శనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, జెంటిల్మెన్ వాకర్, అసోసియేషన్ సభ్యులు కెవి రమణ, సీవీ రెడ్డి, సత్యం, డాక్టర్ రాజశేఖర్, నాగ్ అరుణ్, బిఎస్ఎన్ఎల్ రమణ, వేణు, కే.శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**వర్మీ కంపోస్ట్ ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు నంది ప్రత్రిక.....నిర్దేశించిన లక్ష్యాల మేరకు అభివ ృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..సోమవారం మధ్యాహ్నం నందవరం మండల కేంద్రములోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలం లో జరిగే అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం పాండ్స్ నిర్దేశించిన లక్ష్యం 194 కాగా ఇందులో 54 మాత్రమే పూర్తి అయ్యాయని, త్వరితగతిన వీటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని, పొరపాట్లు జరుగకుండా, వేతనదారులకు విరివిగా పనులు కల్పించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు..తాగునీటి సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నీటి సమస్య తక్కువే అని మార్చి 15 వ తేది నాటికి చెరువులను, ట్యాంక్ లను పూర్తిగా నింపడం ద్వారా తాగునీటి సమస్యలు అంతగా లేవన్నారు.. అయినప్పటికీ ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని, సచివాలయ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు..క్లాప్ మిత్రాలకు పెండింగ్ లో లేకుండా వేతనాలు చెల్లిస్తున్నారా అని కలెక్టర్ ఎంపిడిఓ, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... చెత్త సంపద తయారీ కేంద్రాల వల్ల గ్రామం శుభ్రంగా ఉండటమే కాకుండా వాటి ద్వారా తయారు చేసిన వర్మీ కంపోస్ట్ ను అమ్మడం ద్వారా పంచాయతీలకు నిధులు కూడా వస్తాయన్నారు..చెత్త సంపద తయారీ కేంద్రాల ద్వారా వచ్చే వర్మీ కంపోస్ట్ ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. కలెక్టర్ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

# జవాబుదారీతనంతో అర్జీలు పరిష్కరించాలి

**అధికారులకు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశాలు**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 14 ఫిర్యాదులు**

కర్నూలు నంది ప్రత్రిక..ప్రజల నుండి వస్తున్న అర్జీలను సంబంధింత అధికారులు జవాబుదారీతనంతో సత్వరమే పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. సంజయ్‌గాంధీ నగర్ నందు కల్వర్టు నిర్మించాలని స్థానికులు ఉపేంద్ర, అఖిల్ విన్నవించారు. 2. గోవర్ధన్ నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని ప్రజా చైతన్య పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్, కార్యదర్శి క్రాంతి కుమార్ కోరారు.

3. సంతోష్ నగర్ ఉమాన్ నగర్ నందు డ్రైనేజీ కాలువలు, రహదారులు లేవని, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని స్థానికులు ఇందిరా దేవి, రమణయ్య, రంగముని, తదితరులు ఫిర్యాదు చేశారు. 4. సంతోష్ నగర్ పార్కును అభివ ృద్ధి చేయాలని సంతోష్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి టి.రంగయ్య అర్జీ ఇచ్చారు. 5. క ృష? నగర్ వై.పి. క్రేన్ల వెనుక ప్రాంతంలో వీధి దీపాలు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు మల్లికార్జునయ్య, మల్లేష్, మధు కోరారు. 6. ఎర్ర బురుజు వీధి, పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతాల్లో మ్యాన్ హెూల్ మరమ్మత్తులు చేపట్టాలని జనసేన పార్టీ 11వ వార్డు ఇంచార్జ్ కాశపోగు ప్రకాశ్ కోరారు.

# పశ్చిమ సాగర తీరంలో సాయం సంధ్య వేళ పచ్చని కొబ్బరి చెట్లు కనువిందు చేస్తుంటే.. పడి లేచే కెరటాల మాదిరిగా యోగాభ్యసనాలు శోభాయ మానంగా సాగాయి...





**యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా పర్యాటక ప్రాంతంలో యోగా పేరిట పశ్చిమగోదావరి జిల్లా పేరుపాలెం/కేపీ పాలెం బీచ్ లో నిర్వహించిన యోగాసనాలతో సందడి నెలకొంది..**
**పకృతి ప్రసాదించిన సంగీతంలా సముద్రపు హెూరు లయబద్ధంగా వినిపిస్తుంటే యోగా అభ్యాసకులలో నూతన ఉత్సాహం ఉరకలు వేసింది**
**అందరికీ ఆరోగ్యం - యోగాతో సాధ్యం..**
**ప్రతి ఆసనం ఆరోగ్యప్రదాయిని**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**
**శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్**

మొగల్తూరు: (పేరుపాలెం/కేపీ పాలెం బీచ్): చీఫ్ బ్యూరో జూన్ 16, యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారితే సంపూర? ఆరోగ్యం మన సొంతం అవుతుందని, ప్రతి ఆసనం ఆరోగ్యప్రదాయిని అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమం పేరిట సోమవారం మొగల్తూరు మండలం పేరుపాలెం/కేపీ పాలెం సముద్ర తీరాన సాయంకాల సంధ్యా సమయంలో జిల్లా రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగఅభ్యసన కార్యక్రమంలో పట్టణ ప్రజలు, విద్యార్థి, విద్యార్థులు, అన్ని శాఖల అధికారులతో ఇంటర్నేషనల్ యోగ టీచర్ టి.శిరీష, యోగా మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హాజరై యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. దేశ ప్రధాని పిలుపు మేరకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనలతో యోగాసనాలను ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి ఆసనం ఆరోగ్యప్రదాయని అని, బిపి షుగర్, కిడ్నీ, కీళ్ల వాపులు వంటి అనేక వ్యాధులకు ఆసనాల ద్వారా స్వస్తి పలకవచ్చు అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లాలోని 4,835 ప్రాంతాలలో గత 20 రోజులుగా యోగ అభ్యసన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. మానసిక సమతుల్యత లేని సమాజాన్ని యోగా సరి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఉద్యోగాలు, పనులలో ఒత్తిడికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. మానసిక ఒత్తిడి నుంచి ప్రజలను యోగా విముక్తి కల్పిస్తుందన్నారు. నాణ్యమైన జీవితం యోగాతోనే సాధ్యమన్నారు. నాచురోపతి యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు. యోగాసనాలతో కలిగే ప్రయోజనాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎలాంటి ఖర్చు, మందులు లేకుండా రోగాలు నివారించడం యోగాతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్త ృతంగా పాల్గొనాలని కోరారు.

నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నరసాపురం పేరుపాలెం బీచ్ లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. నెలరోజుల పాటు యోగేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ప్రధానమంత్రి పిలుపుమేరకు, మన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచనలతో రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత నెల 27వ తేదీన వశిష్ట గోదావరి వలందల రేవు నందు ఎంతో గొప్పగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సుదీర్ఘ తీర ప్రాంతంలో నేడు యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకుని అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని కోరారు. నేడు గడుపుతున్న యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా ఎంతో అవసరం అని తెలిపారు. యోగ ఈ నెల రోజులే కాకుండా నిరంతరాయంగా సాధన చేసి ఆరోగ్యానికి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పి వి.భీమారావు, ఆర్డిఓ దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, ఇంటర్నేషనల్ యోగ టీచర్ టి.శిరీష, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ ఏ హరి శ్రీనివాస్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీరామ్, మాస్టర్ ట్రైనర్లు పి రోహిణి, యు. వెంకట రామరాజు, అనంతలక్ష్మి, స్థానిక నాయకులు పోత్తూరు రామరాజు, పేరుపాలెం, కేపీ పాలెం సర్పంచులు తిరుమాని విజయలక్ష్మి, అందే వెంకటలక్ష్మి, తహసిల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వరా?ంధ్ర, వై ఎన్ కాలేజ్, సూర్య కాలేజీల విద్యార్థులు, గౌతమి, వివేక పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. .



# వెన్నుపోటు రాజకీయాలు మీవి..

**-తెలుగుదేశం పార్టీ నాయకులు యన్ రాఘువేంద్ర రెడ్డి సవాల్ ను స్వీకరిస్తాం..**
**-వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి**



మంత్రాలయం, జూన్ 16, మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యన్ రాఘువేంద్ర రెడ్డి మా కుటుంబ సభ్యులు వెన్నుపోటు రాజకీయాలు చేశారని పెర్కొనడం హస్యాస్పదమని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై .ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రాలయం మండలం రాంపురంలోని భీమా నిలయం నందు నియోజకవర్గ నాయకులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘువేంద్ర రెడ్డి వెన్నుపోటు రాజకీయాలు, అభివ ృద్ధి పనులపై చేసిన సవాలును స్వీకరిస్తామని,మీరు ఎక్కడ కావాలంటే అక్కడ చర్చలకు సిద్ధమని ప్రతి సవాలు విసిరారు.నియోజకవర్గ అభివ ృద్ధికి సాదారణ నిధులే తప్ప తమ కూటమి ప్రభుత్వంను ఒప్పించి,ప్రత్యేక నిధులు తెచ్చింది ఏమి లేదని బడాయి మాటలు అపి,అభివ ృద్ధిపై ద ృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరు మీ కుటుంబానికే చెందిందని, 2009లో తేదేపా నుండి ప్రజారాజ్యం,వెంటనే ప్రజారాజ్యంను వీడి వైఎస్సార్ సమక్షంలో కాంగ్రెస్ లోకి,మళ్లీ కాంగ్రెస్ నుంచి తెదేపా,2014 ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ చేరి అధికారం అనుభవించి,తీరా 2024లో శ్రీరంగ నీతులు చెప్పే రాఘవేంద్ర రెడ్డి వైకాపాను వీడి తెదేపాలో చేరడంతో వెన్నుపోటు రాజకీయాలు చేసింది ఎవరో ప్రజలకు తెలుసని,అందుకే కూటమి ప్రభుత్వం సునామీలో ప్రజలు నిన్ను తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు.మీ ఇంటికి గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయిలో గుర్తింపు తెచ్చింది ఒక్క రాంపురం రెడ్డి సోదరులే అని,నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు,దేవుని ఆశీస్సులతో పదిసార్లు ఎమ్మెల్యేగా రాంపురం రెడ్డి సోదరులే గెలుస్తారని అయన ధీమా వ్యక్తం చేశారు. వంద ఎకరాల భూములను మురళీ మోహన్ రెడ్డి కబ్జా చేశారన్న వ్యవహారంపై న్యాయ, రెవెన్యూ విచారణలో మాది తప్పిదం అని తేలితే మురళీ రెడ్డి పేరు మీద ఉన్న ఎకరం భూమి తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి,బీమా రెడ్డి,రాజశేఖర రెడ్డి, రాంమోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, రఘురాం,గజేంద్ర రెడ్డి,శివరాం రెడ్డి,బెట్టనగౌడ్,నాగరాజు, మహాంతేష్ స్వామి,దొడ్డి నర్సన్న,నరసింహులు గౌడ్, ప్రహ్లాద చార్,అమరేష్,బుజ్జి స్వామి,ఏకాంబ రెడ్డి,మాబుసాబ్ తదితరులు పాల్గొన్నారు.



## రాఘవేంద్రున్ని సన్నిధిలో కేంద్ర వ్యవహారాలు శాఖ మంత్రి ప్రహ్లాదజోషి



**మంత్రాలయం , జూన్ 16,** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కేంద్ర వినియోగదారుల, వ్యవహారాలుశాఖ మంత్రి ప్రహ్లాద జోషి కుటుంబ సభ్యులతో ఆదివారం రాత్రి వచ్చారు. అనంతరం సోమవారం ఉదయం రాఘవేంద్రస్వామి మఠానికి చేరుకున్న కేంద్రమంత్రి కి మఠం ఏఏఓ మాధవశెట్టి , మేనేజర్ వెంకటేష్ జోషి , సహాయ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి , ధార్మికాధికారి శ్రీ పతిచార్ లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి పాదపూజ కార్యక్రమంలో పాల్గొని ,రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. సాయంత్రం మఠం ప్రాకారంలో జరిగిన రథోత్సవంలో పాల్గొన్నారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు వారికి శేషవస్త్రం, ఫల మంత్రాక్షితలు, జ్ఞాపికను ఇచ్చి ఆశీర్వదించారు. అంతకుముందు కరా?టక రాష్టం రాయచూరు జిల్లాలోని కల్లూరులో వెలసిన మహాలక్ష్మి అమ్మవారి దర్శించుకున్నారు. వీరితోపాటు ఎంపీ బస్తాపటి నాగరాజు , ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మంత్రాలయం తహశీల్దార్ రవి , సిఐ రామానుజులు , ఎస్ఐ లు శివాంజుల్ , విజయకుమార్ , కోసిగి ఎస్ఐ హనుమంతు రెడ్డి , విద్యుత్ సీఎంవోడి సంతోష్ రావు , రెవెన్యూ అధికారులు , మఠం అధికారులు ఉన్నారు.

## టైపు షాట్ హ్యాండ్లో సిద్ధవటం విద్యార్థిని ప్రతిభ




**సిద్ధవటం నంది పత్రిక జూన్ 16** టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ లో సిద్ధవటం దిగువపేట గాంధీ వీధికి చెందిన పాలెం నిఖిత అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ చాటింది. విద్యార్థిని తండ్రి పాలెం బాబు రామ్ మాట్లాడుతూ తిరుపతిలో ఆదివారం జరిగిన టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ అసోసియేషన్ సమావేశంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సంఘం ప్రతినిధులు మెమొంటోను ప్రశంసా పత్రాన్ని అందజేశారు టైప్ రైటింగ్ షార్ట్ హ్యాండ్ పరీక్షల్లో ఉత్తీరు?లైన వారి భవితకు మంచి పునాది ఏర్పడుతుందని ఆంధ్రప్రదేశ్ టైపు రైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు తెలిపారు కడప నగరానికి చెందిన గీత టైప్ రైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇనిస్ట్రేషన్ లో ప్రాక్టీస్ చేసి పాలెం నిఖిత షార్ట్ హ్యాండ్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది అన్నారు దీంతో అతిథులు వీరికే షీల్డ్ బహుమతి ప్రశంసా పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ జి కే మూర్తి, ప్రతినిధులు పాల్గొన్నారు

## అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.



**మహానంది,జూన్ 16 (నంది పత్రిక ):-** మహానంది మండలంలోని అక్రమార్కుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు.బుక్కాపురం గ్రామంలో మండల సీపీఐ కార్యదర్శి ఆర్.సామెల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ మహానంది మండలం లోని గ్రామాల్లో ప్రభుత్వ భూములను పార్టీ అధికారంలో ఉంటే,ఆ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని తెలిపారు.ఆ ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకొని,ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇవ్వాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని,పేద ప్రజలకు పంచుతామని తెలిపారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలల్లో భాగంగా, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.ఏడాది గడుస్తున్న అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు,లక్ష్మయ్య, ఆంజనేయులు, రాజేశ్వరయ్య,ఆటో బాషా,గురుమూర్తి, పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు తప్పనిసరి

## మండల ఎస్ఐ మహమ్మద్ రఫీ

**సిద్ధవటం నంది పత్రిక జూన్16** మండలంలోని మాధవరం,1 గ్రామపంచాయతీ, పార్వతీపురం గ్రామంలో మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు చోరీల నియంత్రణపై అవగాహన నిర్వహించారు ఈ సందరరేగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాలతో, డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచన మేరకు పార్వతీపురంలో ఆదివారం రాత్రి పల్లెనిద్ర, కార్యక్రమం నిర్వహించి చోరీల నియంత్రణ కొరకై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామస్తులు ఇంటికి తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడితే ఫిర్యాదు చేయాలని మండల ఎస్సై రఫీ తెలిపారు

## రాధాకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో రూ.30 వేల ఆర్థిక సహాయం



**కేసముద్రం, జూన్ 16(నంది పత్రిక):** కేసముద్రం విలేజ్ కు చెందిన గుండబోయిన నాగరాకు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉండటం వలన తోటి రాధాకృష? యాదవ సంఘం సభ్యులు కలిసి మృతుడి భార్య హేమ, కుమారులు రిశాంక్, కృశాంక్ లకు రూ.30 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ రోడ్డు వాడకు చెందిన రాధాకృష? యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది, జూన్ 16 (నంది పత్రిక):-** మహానంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు.ఆలయ అలంకార మండపంలో శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులను వేదపండితులు అర్చకులు,పల్లకిలో ఆశీనులు గావించి,విశేష పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల శివనామస్మరణ మధ్య పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### వర్మీ కంపోస్ట్ ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించండి,,,,,,

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**నందవరం నంది పత్రిక జూన్ 16** నిర్దేశించిన లక్ష్యాల మేరకు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం నందవరం మండల కేంద్రములోని ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలం లో జరిగే అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం పాండ్స్ నిర్దేశించిన లక్ష్యం 194 కాగా ఇందులో 54 మాత్రమే పూర్తి అయ్యాయని, త్వరితగతిన వీటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని, పొరపాట్లు జరుగకుండా, వేతనదారులకు విరివిగా పనులు కల్పించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు..తాగునీటి సమస్యలపై కలెక్టర్ ఆరా తీశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నీటి సమస్య తక్కువే అని మార్చి 15 వ తేది నాటికి చెరువులను, ట్యాంక్ లను పూర్తిగా నింపడం ద్వారా తాగునీటి సమస్యలు అంతగా లేవన్నారు.. అయినప్పటికీ ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని, సచివాలయ సిబ్బందికి ఈ అంశంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. క్లాప్ మిత్రాలకు పెండింగ్ లో లేకుండా వేతనాలు చెల్లిస్తున్నారా అని కలెక్టర్ ఎంపిడిఓ, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.చెత్త సంపద తయారీ కేంద్రాల వల్ల గ్రామం శుభ్రంగా ఉండటమే కాకుండా వాటి ద్వారా తయారు చేసిన వర్మీ కంపోస్ట్ ను అమ్మడం ద్వారా పంచాయతీలకు నిధులు కూడా వస్తాయన్నారు..చెత్త సంపద తయారీ కేంద్రాల ద్వారా వచ్చే వర్మీ కంపోస్ట్ ను రైతులు వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, నందవరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

## పుట్టగొడుగుల పెంపకం ద్వారా మహిళలు అదనపు ఆర్థిక ఆదాయం



**మహానంది జూన్ 16 (నంది పత్రిక):-** పుట్టగొడుగుల పెంపకం ద్వారా మహిళలు అదనపు ఆర్థిక ఆదాయం పొందవచ్చని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు.మహానంది సమీపంలోని వ్యవసాయ కళాశాలలో మహానంది,పాణ్యం మండలాలకు చెందిన ఎస్సీ మహిళలకు పుట్టగొడుగుల పెంపకంపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం మార్కెట్లో పుట్టగొడుగులకు మంచి ఆదరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎల్. విజయభాస్కర్,డా.జి.ఫరీద, డా.గురవి రెడ్డి,డా.గణేష్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## హరీశ్ రావుకు అస్వస్థత... ఆసుపత్రిలో చేరిక

బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే బేగంపేటలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు అక్కడ చికిత్స అందిస్తున్నారు.

## కుక్కల నుండి పసి పిల్లల ప్రాణాలకు రక్షణ కల్పించండి - సీపీఐ.





**బేతంచెర్ల జూన్ 16 (నందిపత్రిక ).** బేతంచర్ల పట్టణంలో కుక్కల నుండి పసిపిల్లల ప్రాణాలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శి భార్గవ్.యన్నా మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు సంఘటన తెలిసుకున్న వెంటనే సంఘటన ప్రాంతానికి వెళ్లి బాధితుడు ప్రణీత్ ని పరామర్శించి కాలనీ వాసులతో జరిగిన విషయాన్ని తెలుసుకోని అనంతరం ఈ సందరరేగా మాట్లాడుతూ.... పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో చిన్నపిల్లాడిని కుక్కలు కరిచి చనిపోయిన సంఘటన మరువక ముందే నాలుగు రోజుల కిందట బోయపేటలోని ఆరు సంవత్సరాల చిన్న పాపని కలవడం జరిగింది, సంఘటన మరువక ముందే మళ్లీ ఈరోజు (సోమవారం) హనుమ నగర్ కాలనీకి చెందిన రాజేష్, మౌనిక దంపతుల ప్రణీత్ రెండున్నర సంవత్సరాల వయసు గల చిన్నపిల్లాడు ఇంటి ముందే ఆడుకుంటుంటే సుమారుగా నాలుగు కుక్కలు వచ్చి దాడి చేయడం వెళ్లడంతో పిల్లవాడి అరుపులు వినపడటంతో కాలనీవాసులు కుక్కల్ని తరిమి పిల్లాడి ప్రాణాలను కాపాడడం జరిగిందని ప్రభుత్వ అధికారులు కుక్కలు నియంత్రిస్తున్నాం అని చెప్తున్నారు తప్ప పలుమార్లు సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి మరోమారు ఇలాంటి సంఘటనలు జరగకుండా పట్టణంలోని ప్రజలకు చిన్న పిల్లలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు కాలనీవాసులు ఉన్నారు

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదం పై జనసేన నాయకులు మారచూ గురుబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం.



**నంద్యాల ప్రతినిధి:: జూన్ 16 (నంది పత్రిక)** నంద్యాల జనసేన నాయకులు మారచూ గురుబాబు మాట్లాడుతూ గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం అని అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని బిజెమెడికల్ కాలేజీ మెస్ పై విమానం కూలడం తో విమానం లోని ప్రయాణికుల తో పాటు మెస్ లోని దాదాపు 20 మంది మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది పేర్కొన్నారు ఈ సందరరేగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని, అదే విధంగా క్షతగాత్రులకి వెంటనే సరైన వైద్య సదుపాయం అందించాలని కోరుకుంటున్నానువారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ

**మంత్రాలయం , జూన్ 16,** ఆదోని డివిజన్ లోని మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం ఆవరణంలోని ఈ నెల 18వ తేదిన నిర్వహించనున్న "యోగాంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడేలా ఉద్దేశించబడుతుందన్నారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి అభివృద్ధికి ఇది దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ అధికారులతో పాటు స్వఛరేద సంస్థలు, యోగా గురువులు, సామాజిక కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించాలని ఆయన కోరారు. పెద్ద ఎత్తున హాజరై యోగా ప్రయోజనాలను స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు, ఎంపీడీవో, వార్డ్/గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషిని కలిసిన.. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి



**మంత్రాలయం, జూన్ 16,** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చినటువంటి కేంద్ర మంత్రివర్యులు శ్రీ ప్రహ్లాద్ జోషిని మంత్రాలయం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ విష?వర్ధన్ రెడ్డి, పెద్దకడబూరు మండల అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ ఉస్మాన్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వంలో ఉన్నటువంటి టిడిపి బిజెపి కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రికి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ తప్పకుండా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడతామని తెలిపారన్నారు.

## ఎమ్మెల్యే అధ్యక్షతన సంస్థాగత ఎన్నికలపై సమీక్ష...



**నంది పత్రిక వెలుగోడు:** మండలం వేల్పనూరులోని తన స్వగృహంలో శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి .ఈ సమావేశంలో ఆయా మండలాల పరిశీలకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు ప్రతి గ్రామంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సంస్థాగత ఎన్నికలు సజావుగా, గౌరవప్రదంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందరరేగా నాయకులతో పార్టీ బలోపేతానికి సంబంధించిన వ్యూహాలు, కార్యక్రమాల రూపురేఖలు కూడా చర్చించబడ్డాయి.

## సహాయం చేసే వారికి రివార్డు: ఎస్సై పీరయ్య



**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాల : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిస్సహాయ స్థితిలో ఉన్న క్షతగాత్రులకు సహాయం చేసే వారికి రివార్డు లభిస్తుందని శిరివెళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ బి. చిన్న పీరయ్య అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడి సరైన సమయంలో సరైన సహాయం లభించక గాయపడ్డ వారు మృతి చెందుతున్న సందరాలే చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీస్ , 108 అంబులెన్స్ కు ఫోన్ చేయటం లేదా క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి సహాయం చేసే వారికి రివార్డు అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక మనిషి జీవితంలో ఓ ప్రాణాన్ని కాపాడిన కూడా అతడిని దేవుడిలా చూస్తారని ఎస్ఐ పీరయ్య అన్నారు.

# బీఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదు







**పదేళ్ల పరిపాలించిన బిజెపి, బీఆర్ఎస్‌లు కాంగ్రెస్ 18 నెలల ప్రజా ప్రభుత్వాన్నివిమర్శించడం సరికాదు**

**పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ఎన్ని ఇండ్లు కట్టించారో ప్రజలకు చెప్పాలి**

**బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మద్దు**

**దశల వారిగా ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది**

**10 ఏండ్లు పాలించిన వాళ్ళు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు**

**బిఆర్ఎస్ నాయకుల పై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జూన్ 16:** సోమవారం ములుగు జిల్లా కేంద్రం లో తోకుంట రోడ్డుకు యువకులు, పిల్లల వ్యాయామం కొరకు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన (జిమ్) ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు అనంతరం ములుగు జిల్లా కేంద్రములో జంగన్నపేట రోడ్డుకు ఏర్పాటు చేసిన హెచ్పీ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల పరిపాలించిన బిజెపి, బీఆర్ఎస్‌లు కాంగ్రెస్ 18 నెలల ప్రజా ప్రభుత్వాన్నివిమర్శించడం సరికాదు పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ఎన్ని ఇండ్లు కట్టించారో ప్రజలకు చెప్పాలి రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు గత 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని ఏలిన కేసీఆర్ ఒక్క 1000 ఇళ్లు కూడా ఇవ్వలేదని ఇచ్చిన ఇళ్లు కూడా అసంపూర్తిగా ఉన్నాయని ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది ఇందిరమ్మ పథకం అని మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూన్ 16:** ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 15 లక్షల 22 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి సీతక్క అన్నారు పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చినకా ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇవ్వడం జరుగుతుంది అని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగ్గన్నపేటలో తన సోదరుడు సాంబన్న వర్ధంతి సభ

**ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూన్ 16 :** ములుగు మండలం లోని మంత్రి గారి స్వగ్రామం జగ్గన్న పేట గ్రామములో తన సోదరుడు సాంబన్న 26 వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ల్ణ ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



## తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నంది పత్రిక 16:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని వారి ఆశీస్సులు పొందామని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు మరియు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పై ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు.



## జూన్ 19న తెలంగాణ క్రీడా పాఠశాలలకు ఎంపిక పోటీలు.



**కేసముద్రం, జూన్ 16(నంది పత్రిక):** రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలైన హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ లలో నాలుగవ తరగతిలో అడ్మిషన్ల కొరకు మండల స్థాయి ఎంపికలు కేసముద్రం మండలంలోని కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో జూన్ 19 గురువారం ఉదయం 10 గంటల నుండి పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు మూడవ తరగతి ఉత్తీర?త పొంది ఈ సంవత్సరం నాల్గవ తరగతి చదువుతూ ఉండాలని, వారు 01.09.2016 నుండి 31.08.2017 మధ్య జన్మించిన వారై ఉండాలని మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు 19 వ తేదీ లోపే టిజిఎస్ఎస్. తెలంగాణ.జిఓవి.ఇన్ వెబ్ సైట్ కి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే ఈ పోటీలకు హాజరు కావాలని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు రెండు పాస్ ఫొటోలు, జనన ధ్రువీకరణ పత్రము స్కూలు నుండి, జనన ధ్రువీకరణ పత్ర ము (ఎమ్మార్వో లేదా మున్సిపాలిటీ నుండి), స్టడీ సర్టిఫికెట్ ప్రస్తుత పాఠశాల నుండి, మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు (ఒరిజినల్), కమ్యూనిటీ సర్టిఫికెట్ (కులం), ఆన్లైన్ చేసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లను విద్యార్థులు తీసుకురావాలని, మండలం లోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేసి ఆ రోజు హాజరుపర్చాలని కోరారు.

## ఫలిస్తున్న ప్రభుత్వ బడిబాట కార్యక్రమం.

**ఎంపీపీఎస్ కల్వల లో భారీగా విద్యార్థుల ప్రవేశాలు.**



**కేసముద్రం, జూన్ 16(నంది పత్రిక):** ఏప్రిల్ 18నుండి 23 వరకు, అలాగే జూన్ 1 నుండి 11 వరకు ఎంపీపీఎస్ కల్వల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా సతాలీతాలు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు కల్లెం వీరారెడ్డి అన్నారు. కల్వల గ్రామంలోనే కాకుండా చుట్టు పక్కల తండాలైన ధరావత్ తండా, భాగ్య నాయక్ తండ, బావాజీ తండా, వనాలకుంట తండాలు, అమీనాపురం బీసీ కాలనీ, హనుమంతరావు కాలనీ లలో బడిబాట నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన మూడు రోజుల్లో దాదాపుగా 65 అడ్మిషన్లు వచ్చాయని, అడ్మిషన్లలో గ్రామ పెద్దలు, వీఆర్ఏ, నవోదయ గెస్ట్ లెక్చరర్ ల పిల్లలు, కల్వల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు షేక్ సయ్యద్ తన కుమార్తెను కూడా పాఠశాలలో సోమవారం అడ్మిషన్ చేయించినట్లు వీరారెడ్డి తెలిపారు. అడ్మిషన్లు పెరగడం వల్ల వారికి సంబంధించిన యూనిఫామ్స్, పుస్తకాలు కావాలని కల్వల పాఠశాల హెచ్ఎం వీరారెడ్డి ఎంఈఓ యాదగిరిని కోరగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, తప్పకుండా నేడు పుస్తకాలు పంపిస్తానని, యూనిఫార్మ్ వారం రోజుల్లో పంపిస్తామని తెలిపారన్నారు. పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ యూనిఫామ్స్ కాకుండా మరొక కలరూలే యూనిఫామ్స్, టై, బెల్ట్, ఐడి కార్డ్, షూస్ అందించామని తెలిపారు. అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు, వారి చిత్తశుద్ధి, పట్టుదల, కఠోర శ్రమ మొదలైనవి తల్లిదండ్రులకు మంచి విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలిగించడం వల్ల కల్వల పాఠశాల ఉపాధ్యాయుల కృషి ఫలించి, పాఠశాల లో విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 120 కు చేరుకుందని తెలిపారు.

## ఘనంగా ఆర్మీ జవాన్ ను సన్మానించిన పాత్రికేయులు




**కేసముద్రం, జూన్ 16(నంది పత్రిక):** ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్ కు టియుడబ్ల్యూజె హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ మాట్లాడుతూ కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ జెనిగల మురళి ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్లో పాల్గొన్నాడని తెలిపారు. దాయాది దేశానికి భారత సైన్యం సత్తా చూపిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఉగ్ర స్థావరాలను పేల్చి విజయకేతనం ఎగురవేశారని కొనియాడారు. సైనికుడికి సన్మానం చేస్తే దేశానికి చేసినట్లేనని సెలవులపై వచ్చిన ఆర్మీ జవాన్ మురళికి సన్మానం చేయడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి, కూన శ్రీను, రవిచంద్ర, దామోదర్, జగన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి**



**కేసముద్రం, జూన్ 16(నంది పత్రిక):** మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ఉపాధ్యాయ బృందంతో కలిసి సోమవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి ముందే ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పాఠశాలలకు సరఫరా చేయడం సంతోషకరమన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ప్రకాష్, సోమయ్య, నాగరాజు, పార్థసారథి, సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, విజయ కుమారి, శ్వేత, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేటీఆర్ సెల్‌ఫోన్ సీజ్‌కు ఏసీబీ అధికారుల యత్నం.. తీసుకు రాలేదన్న కేటీఆర్

ఫార్ములా ఈ-రేసు నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. దాదాపు 8 గంటల పాటు అధికారులు ఆయనను విచారించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ప్రయత్నించారు.

## ఉమ్మడి ఘట్కేసర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు.. వేణుగోపాల్ గౌడ్ ..

**రెండోసారిగా అధ్యక్షుడిగా టెన్ టీవీ వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా వి6 భూపాల్, ప్రధాన కార్యదర్శిగా రాధాకృష్ణ స్టార్ 9 న్యూస్ ..**



**ఘాట్కేసర్ నంది పత్రిక 16:** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ మండలం ఎలక్ట్రానిక్ మీడియా కమిటిని ఎన్నుకున్నారు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు టెన్ టీవీ వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం,సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తామని వారు అన్నారు. అందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన స్టార్ 9 న్యూస్ రాధాకృష? మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణ మరియు జర్నలిస్టుల పై దాడులు అరికట్టేందుకు జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఇళ్ల పట్టాల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు .. అధ్యక్షుడిగా టెన్ టీవీ వేణు గోపాల్, ఉపాధ్యక్షుడిగా వి6 భూపాల్, ప్రధాన కార్యదర్శిగా రాధాకృష? స్టార్ 9 న్యూస్, సంయుక్త కార్యదర్శిగా బిగ్ టీవీ వెంకట్ రెడ్డి, కోశాధికారిగా సాక్షి టీవీ రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎన్ టివి రామ్ చందర్, టీ న్యూస్ రాకేష్, హెచ్.ఎం.టీ.వి కరుణాకర్ గౌడ్, స్వతంత్ర టీవీ రాజు గౌడ్, జీ తెలుగు న్యూస్ జీవన్ గౌడ్, సలహాదారులుగా రాజ్ న్యూస్ సతీష్, 99 టీవీ వెంకట్ గౌడ్, అర్.టీవీ రమేష్, ముఖ్య సలహాదారులుగా ఐ న్యూస్ సంతోష్, కార్యవర్గ సభ్యులుగా కార్తీక్,సుందర్,సన్నీ,సుమన్ ఎన్నికయ్యారు .



# పోలీస్ స్టేషన్ నాగలదిన్నె చెక్కు పోస్ట్ ను తనిఖీ







**గ్రామాల్లో ఎక్కడైనా అరాచకాలు చేస్తే శిక్షలు తప్పవు**

**గ్రామ పోలీసులపై ప్రత్యేక నిఘ**

**ఏ గ్రామంలో అయితే అరాచకాలు ఎక్కువైతావో ఆ గ్రామ పోలీస్ అధికారదే బాధ్యత**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఐపీఎస్,**

నందవరం నంది పత్రిక జూన్ 16 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నందవరం పోలీసు స్టేషన్ ను, నాగల దిన్నె చెక్ పోస్టును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గురుజాల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం ను దర్శించుకున్నారు.

**పోలీసులకు తగిన సూచనలు చేశారు.** విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మధు సుధన్ రావు, నందవరం ఎస్సై కేశవ కానిస్టేబుల్ పాల్గొన్నారు



# రైతు నేస్తం సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూన్ 16: రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కానారేన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి. ఈ వీడియో కానారేన్స్ కు జిల్లాలోని మల్లంపల్లి మండలం కేంద్రంలోని రైతు వేధిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# మండల కన్వీనర్ ఎవరికి వరించునో

**తెదేపాకు క్యాడర్ ఎఫెక్ట్ ఉందా? కొనసాగుతోంది మంచిగానే శీర్షికతో 6 రోజుల క్రిందే నంది పత్రిక ప్రచురితం**

**మండల కన్వీనర్ ఆశావహులు వీరే**

అమరాపురం నంది పత్రిక న్యూస్ జూన్16: మండల తెలుగుదేశం పార్టీ రథసారథి కన్వీనర్ గణేష్ పదవి కాలం పూర్తయిన తరుణంలో వాడి వేడిగా మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మండలంలోని నాయకుల మండల కన్వీనర్ ఎన్నికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వివరాల్లోకెళితే గత ఆరు రోజుల క్రింద మండల తెదేపా క్యాడర్ ఎఫెక్ట్ ఉందా? కొనసాగుతోంది మంచిగానే అనే శీర్షికతో నంది పత్రిక లో మండల కన్వీనర్ ఎన్నికలపై ప్రచురితం జరిగిన విధితమే. పార్టీ రథసారథి ఈసారి 11మంది తో ఆశావాహులు అధిష్టానానికి ప్రతిపాదించినట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికీ






మండల రథసారథి కన్వీనర్ పదవి ఎవరికి వరించునో సమయం రానే వచ్చేసింది. మడకశిర నియోజకవర్గం రథసారథి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు" తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాస్టర్" గుండుమల తిప్పే స్వామి ప్లాన్ మండల తెలుగుదేశం పార్టీ అందరి అభిప్రాయం మేరకు త్వరలోనే ప్రకటించే అవకాశం ఉన్నది. ఇందులో భాగంగా ప్రస్తుత మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గణేష్ కొనసాగించేందుకు ప్రయత్నం ఉందని నంది పత్రిక ప్రతినిధికి సమాచారం. మాస్టర్ ప్లాన్ త్వరలో మండల నూతన కన్వీనర్ ఎవరికి వరించినో వారికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఆశావాహులు నాగోవనపల్లి మంజునాథ్, మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, దేవగనపల్లి మంజునాథ్ యాదవ్, వలస మీసేవ నిరంజన్, గునేపల్లి శ్రీరామ్, తముడేపల్లి జిటి అనిల్ కుమార్, అగ్రహారం నవీన్ కుమార్, మద్దనకుంట ఈర్లింగప్ప, కెంకేర నింగేగౌడ మరియు ఇంకొక పేరు కూడా హై కమాండ్ ద ృష్టికి ప్రతిపాదించినట్లు సమాచారం.ల

# వ్యాయామం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం .

**వ్యాయామం శక్తిని పెంచుతుంది. దశల వారిగా ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత మాది . రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూన్ 16: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, ఆందోళనలను నివారించవచ్చనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తోపు కుంట లో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో రెండు ఓపెన్ జిమ్ సెంటర్ల లు ఉన్నాయని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని,ఆత్మగౌరవాన్ని మెరుగుపరుస్తుందని, వ్యాయామం అధిక బరువు పెరగకుండా నిరోధించడంలో, బరువు తగ్గకుండా ఉండటానికి సహాయపడుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఒక జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ఇళ్లు లేని నిరుపేదలకు మొదటి విడత గా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేయడం జరిగినదని అన్నారు. ఇళ్ళు లేని నిరుపేదలు ఆందోళన చెందవద్దనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.





**ప్రజావాణి ఫిర్యాదులు- 63.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో( నంది పత్రిక) జూన్ 16: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు రాగా అత్యధికంగా గ ృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 17, ఉపాధి కల్పనకు 06, పెన్షన్ 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఒ లు, తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా క్యాంపియన్బి2025 డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సమావేశం



**జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) మహేందర్**

ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) జూన్ 16: తెలంగాణ రాష్ట్రం కుటుంబ సంక్షేమ మరియు ఎన్హెచ్ఎం డైరెక్టర్ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ,ఈరోజు జిల్లా కలెక్టర్ కానారేన్స్ హాల్లో" స్టాప్ డయేరియా క్యాంపియన్బి2025"మీద డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది. ఈ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) మహేందర్ జి మాట్లాడుతూ, డయేరియాతో ఏ ఒక్క పిల్లవాడు మరణించకూడదని, వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున క్లోరినేషన్ చేసిన నీటిని గ్రామాలలో సరఫరా చేస్తే డయేరియా నివారించవచ్చని, డయేరియా కంట్రోల్ ముందస్తు చర్యలపై, గ్రామాలలో అవగాహన కల్పించాలని వైద్య శాఖను కోరుతూ, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ , పంచాయతీరాజ్ శాఖ విద్యాశాఖ, రూరల్ డెవలప్మెంట్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పనిచేసే ములుగు జిల్లాలో డయేరియాతో మరణాలు సంభవించకుండా అరికట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ 0-5 సంవత్సరాలున్న ప్రతి ఇంటిలో ఓ ఆర్ ఎస్ మరియు జింక్ టాబ్లెట్ లను అందుబాటులో ఉంచాలని, పాఠశాలల విద్యార్థులకు హ్యాండ్ వాషి పై డీమాన్స్ట్రేషన్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రతకూ అలవాటు పడే విధంగా విద్యార్థులను తయారు చేయాలని విద్యాశాఖకు సూచించారు. అంగన్వాడి సెంటర్లలో వి హెచ్ యన్ డి కి, వచ్చే గర్భిణీ స్త్రీలకు పాలిచ్చు తల్లులకు డయేరియా నియంత్రణకు ముందస్తు తీసుకోవలసిన చర్యలు, వేడి చల్లార్చిన నీటిని పిల్లలకు తాగించాలని ,వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కలిగి ఉండాలని మొదలగు విషయాలపై అవగాహనను పెంపొందిస్తే, స్టాప్ డయేరియా క్యాంపెయిన్బి 2025 ను విజయవంతము చేయవచ్చునని జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ .రణధీర్ వివరించారు. వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శన కావించి వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. పాఠశాలల్లో మరియు అంగన్వాడి సెంటర్లలో ఆశ్రమ స్కూళ్లలో, ట్రైబల్ వెలారే పాఠశాలలలో, ఉచిత వైద్య క్యాంపులను నిర్వహిస్తూ, ఆరోగ్య సూత్రాలపై అవగాహనను పెంపొందిస్తున్నామని, అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పాఠశాలల్లో ఓ ఆర్ ఎస్ జింక్ కార్నర్లను ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర? సంపత్ రావు జిల్లా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# వరల్డ్ రికార్డుకు రెడీ విశాఖలో సీఎం చంద్రబాబు

యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో అంతరాగేం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం ఆఫ్లైన్, ఆన్లైన్ విధానాల్లో నిరంతర యోగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న 'యోగాంధ్ర' అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు ముందు, ముఖ్యమంత్రి చంద్రబాబు యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆర్కే బీచ్ను సందర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు. వీఐపీల భద్రత, ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక సమీక్ష సమావేశంలో, యోగా దినోత్సవ ఏర్పాట్లకు సంబంధించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ క ృష?బాబు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. భద్రతాపరమైన అంశాలపై డీజీపీ హరీశ్గుప్తా వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ, "పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో స్థానం సంపాదించేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి" అని తెలిపారు.

# అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం







**5 లక్షల మంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ**

**నాకు నచ్చిన నగరం విశాఖ...**

**ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు**

**యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి**

**విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం**

**విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి**

**-మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ఆర్కే బీచ్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి**

**అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష**

**విశాఖటప్నం,చీఫ్ బ్యూరో జూన్ 16 నంది పత్రిక** ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్ లో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**నాకు నచ్చిన నగరం విశాఖ** 'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు.

**డిక్లరేషన్ ప్రకటిస్తాం** 'నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్య రంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ నెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగుతాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తాం.

**గిన్నిస్ రికార్డు సాధిస్తాం** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం, మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా. యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21వ తేదీన పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చేయడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగం కావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతున్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలరోజులపాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం..తప్పకుండా సాధిస్తాం.

**విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి** '9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకోవాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూ భాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100 మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏదైనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆంటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్ట్స్ అందిస్తాం.

**వారసత్వ సంపద యోగా** ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యమై ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావితరాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకోవాలి. ప్రస్తుతం ఏదైనా ఆరోగ్య సమస్యకు మెడిసిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది. యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉంటాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతాలు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వారా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్నిస్తాం.

**కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు** 'బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం. 6 నెలల్లో చిత్తూరు, రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు నిర్వహిస్తాం. ఏపీని ఆరోగ్యాంధ్రగా మార్చుతా. హెల్తీ, వెల్తీ హ్యాపీ రాష్ట్రంగా మార్చుతాం. కలుషిత ఆలోచన చేస్తే కలుషిత ఫలితాలే వస్తాయి...స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తే స్వచ్ఛమైన పలితాలు వస్తాయి. ఇది మీడియా, సోషల్ మీడియా, రాజకీయ నాయకులు, సమాజంలో అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు కలుషిత ఆలోచన చేసి సమాజాన్ని కలుషితం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారిని సమాజానికి దూరం పెడితేనే బాగుంటాం. లేదంటే సమస్యల సుడిగుండంలో ఇరుక్కుపోతాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.





## ఆరేళ్ళ క్రితం వాడు నలుగురిని చంపేశాడు.



**మంత్రాలయం జూన్16 (నంది దిన ప్రతినిధి)**ఇప్పుడు కొత్త జైలర్ వచ్చినా కూడా వాడిని మాత్రం బయటకు తీసుకురారు. అని భయపడుతూ రూమ్ నెంబర్ 13 లో ఉన్న ఖైదీని చూస్తూ చెప్పాడు ఓ ఖైదీ . అవునా వాడి పేరేంటి? అని అడిగాడు మరొక ఖైదీ నేనిక్కడ 10 సంవత్సరాలుగా ఉంటున్నాను . వాడి పేరు కాదు కదా మొఖం కూడా నేను చూడలేదు. అందరూ వాడిని 402 అంటారు. అప్పుడెప్పుడో వాడిని సెల్లులో నుండి బయటకు తీసుకవస్తే ఇక్కడే ఉన్న నలుగురు ఖైదీలను వాడు చంపేశాడు . అప్పటినుండి వాడిని ఆసెల్ లోపల ఉంచారు కానీ బయటకు మాత్రం తీసుకు రావట్లేదు.అని చెప్పాడు మొదటి ఖైదీ. ఏయ్ అందరూ లైన్లో నిలబడండి. కొత్త జైలర్ గారు వస్తున్నారు. బుద్ధిగా నడుచుకున్నారంటే మిమ్మల్ని తొందరగా బయటకు పంపిస్తారు . పిచ్చి వేషాలు వేశారంటే పది రోజులు చీకటి గదిలోనే ఉంటారు. అని ఖైదీలను అందరిని బెదిరించాడు ఓ సెంట్రీ . ఖైదీల అందరూ గ్రౌండ్ లోకి వచ్చి వరుసగా నిలబడుతూ ఉన్నారు.అంతలో కొంతమంది దృష్టి అక్కడ ఉన్న టెర్రరిస్టుల మీద పడింది .ఓరి నాయన ఈటెర్రరిస్టులను కూడా గ్రౌండ్ లోకి ఎందుకు తీసుకు వస్తున్నారు ? వీళ్ళ వల్ల ఏదైనా గొడవ జరుగుతుందేమో అని భయపడ్డారు కొంతమంది ఖైదీలు. మరోవైపు రూమ్ నెంబర్ 13 లో ఉన్న ఖైదీ దగ్గరకు వెళ్లి , కొత్త జైలర్ వస్తున్నాడు . నువ్వు కూడా బయటకు వస్తావా 402 ? అని అడిగాడు సెంట్రీ శంకర్ పటేల్. వాడు నాకోసం వస్తున్నాడా? అని నిర్లక్ష్యంగా అడిగాడు ఆ ఖైదీ నెంబర్ 402. జైలర్ గారికి గౌరవం ఇచ్చి మాట్లాడు అని సీరియస్ గా చెప్పాడు శంకర్ పటేల్. ఎవరికి గౌరవం ఇవ్వాలో నాకు బాగా తెలుసు . అది సరే కానీ నీ దగ్గర పంచదార ఉంటే పంపించు . నా గదిలో చీమలు ఉన్నాయి . వాటికి మేత వెయ్యాలని గదిలో నేల మీద ఉన్న చీమలను చూస్తూ శంకర్ తో చెప్పాడు. ఆఖైదీ చీమకి కూడా హాని చెయ్యని వాడివి జైలుకు ఎందుకు వచ్చావు ? నీ వాళ్లంటూ ఎవరూ లేరా ? ఇన్ని సంవత్సరాలలో నిన్ను చూడడానికి ఒక్కరు కూడా ఎందుకు రాలేదు ? అని అనుమానంగా అడిగాడు శంకర్. అతనికి సమాధానం చెప్పకుండా ఎటో చూస్తూ ఉండిపోయాడు ఆ ఖైదీ నెంబర్ 402.అంతలో కొత్త జైలర్ వచ్చాడు అని ఎవరో గట్టిగా అరవడంతో శంకర్ జైలర్ దగ్గరకు వెళ్ళాడు.సర్ ఖైదీల అందరూ మిమ్మల్ని పలకరించ డానికి బయటే ఉన్నారు. మీరు ఒకసారి వాళ్లను చూస్తే లోపలికి పంపిస్తాము . పాలలో కొంతమంది టెర్రరిస్టులు కూడా ఉన్నారు . ఎక్కువసేపు టెర్రరిస్టులు గ్రౌండ్లో ఉండడం మంచిది కాదని జైలర్ సందీప్ శర్మతో చెప్పాడు శంకర్.సరేనని అందరిని పలకరించడానికి గ్రౌండ్ లోకి వెళ్లి ఒక్కొక్కరిని చూస్తూ ముందుకు కదులుతూ ఉన్నాడు సందీప్ శర్మ . అంతలో చివరి లైన్ లో ఉన్న టెర్రరిస్టులు ఒకరికొకరు సైగ చేసుకున్నారు . గ్రౌండ్లో పాతిపెట్టిన గాజు ముక్కలు బయటకు తీసి ముందుకు దూకి సందీప్ శర్మ మెడకు గురి పెట్టారు.మర్యాదగా తలుపులు తెరవండి . లేదా మొదటి రోజే మీ కొత్త జైలర్ చచ్చిపోతాడు అని వార్నింగ్ ఇచ్చాడు ఒక టెర్రరిస్ట్ . మర్యాదగా సార్ ని వదిలిపెట్టు షకీర్ . తలుపులు తెరిచినా మీరు పారిపోలేరు . మా వాళ్లు కాల్చి చంపేస్తారు. అని బెదిరించాడు శంకర్ ఎలా తప్పించుకోవాలో మాకు తెలుసు కానీ ముందు తలుపులు ఓపెన్ చెయ్ . లేదంటే వీడు చస్తాడు అని సందీప్ శర్మ గొంతును బలంగా పట్టుకుంటూ చెప్పాడు షకీర్, టెర్రరిస్టులు అందరూ కలిసి అక్కడ ఉన్న వారిని బెదిరిస్తూ సందీప్ శర్మను డోర్ దగ్గరకు తీసుకు వెలుతూ ఉన్నారు . వెంటనే శంకర్ రూమ్ నెంబర్ 13 దగ్గరకు చేరుకున్నాడు. మా సార్ ని కాపాడు. ఆ టెర్రరిస్టుల నుండి నువ్వే ఆయనను కాపాడగలవు. అని ఖైదీ నెంబర్ 402తో కంగారుగా చెప్పాడు శంకర్ . ఖైదీ నెంబర్ 402 కొత్త జైలర్ సందీప్ శర్మను కాపాడగలడా? చీమకు కూడా అపకారం చేయని అతను నలుగురిని ఎందుకు చంపాడు? అతను బ్యాగ్రౌండ్ ఏంటో తెలుసుకోవాలి అంటే క్లిక్ చేయండి.

## నేను ప్రస్తుతం నా అత్త మామలతో కలిసి ఉన్నాను.

**మంత్రాలయం జూన్ 16 (నందిదినపత్రిక ప్రతినిధి)** నేను కొంతవరకు గ్రామంలాంటి ప్రాంతంలో నివసిస్తున్నాను. నాకు 10 నెలల వయస్సు గల ఆడపిల్ల ఉంది, మరియు నేను ఇంటి బాధ్యతలను నిర్వహిస్తూనే, నాబిడ్డను జాగ్రత్తగా చూసుకోవడం మరియు కార్యాలయ పనిని నిర్వహించడం. నేటితరంలో చాలా మంది భర్తలు తమ భార్యలను ఇంటి పనులు మరియు పిల్లల సంరక్షణతో మద్దతు ఇస్తారు. కానీ నా విషయంలో ఇది భిన్నంగా ఉంటుంది. నాభర్త చాలా ప్రేమగలవాడు, అయినప్పటికీ అతను దానిని బహిరంగంగా వ్యక్తపరచలేదు నేను ఇప్పటికీ అతని ప్రేమనుఅనుభవిస్తాను. అయితే, కొన్నిసార్లు నేను నాజీవితాన్ని ఇష్టపడను. నేను ఒక రకమైన జైలులో నివసిస్తున్నట్లు అనిపిస్తుంది. నన్ను అర్థం చేసుకున్న వారు ఎవ్వరూ ఇక్కడ లేరు. నాభర్తకు కోపం వచ్చినప్పుడు, అతను కొన్నిసార్లు నన్ను అరుస్తూ విషయాలు విసిరివేస్తాడు. నేను తిరిగి అరవలేను ఎందుకంటే ఇది అతని ఇల్లు మరియు వారు నిరంతరం నాకు గుర్తు చేస్తారు. నాతల్లిదండ్రులతో ఇవన్నీ పంచుకోవాలని అనుకోవడం లేదు ఎందుకంటే నాకు వారిని బాధపెట్టడం ఇష్టం లేదు.నాకు ఏదో సలహా అవసరం. నేను కుటుంబ సభ్యునిగా జీవించాలని కుంటున్నాను. నాకారణాలు నాకు ఉన్నాయి. మాది ప్రేమ వివాహం. నాఅత్తకు చాలా అత్యాశ మరియు ఎల్లప్పుడూ పొరుగు వారి ముందు చూపించాలని అనుకుంటూ ఉంటారు. ఆమె తరచూ నాకుటుంబం నుండి ఎక్కువ డిమాండ్ చేస్తుంది. నేను తగినంత కట్నం తీసుకు రాలేదని లేదా నేను సరసమైన చర్మం గలవాడిని కాదని నాఅత్తగారు నిరంతరం ఫిర్యాదు చేస్తుంది. అయినప్పటికీ, ఆమె ఆకాంక్ష పూర్తి కాదు.

# అసలైన ఆనందం యొక్క రహస్యం

ఒకానొకప్పుడు ఒక యువకుడు ఉండేవాడు, అతను అసాధారణంగా చురుకైన మనస్సు కలిగినవాడు. ఏదైనా చాలా త్వరగా, సులభంగా నేర్చుకునే ప్రత్యేకమైన ప్రతిభను కలిగినవాడు. చాలామందికి ఏదైనా నేర్చుకోవడానికి కొన్ని నెలలు లేదా సంవత్సరాలు పడుతుంది, అయితే అదే విషయాన్ని అతను కొద్ది రోజుల్లోనే నేర్చుకోగలడు. అతని కీర్తి చాలా దూరం వ్యాపించి, అంతటి తెలివితేటలు కలిగినవారు ఎవరూ లేరని అందరూ చెప్పుకోవడం మొదలుపెట్టారు. కానీ లోలోపల అసంతృప్తిగా, కొంత కలవరానికి గురవుతున్నాడని అతనికిమటుకే తెలుసు. ప్రతి వ్యక్తికీ, బయటవారికి ఎలా కనిపించినా, తన అంతర్గత స్థితి గురించి, లోపల నుండి తాను ఎలా ఉన్నాడో తెలుస్తుంది. అలాగే ఇతను కూడా అంతర్గతంగా చాలా ఇబ్బందిపడుతున్నాడు, కానీ తన అహంకారంతో, గర్వంతో తన ఇబ్బందులను కప్పిపుచ్చాలనుకున్నాడు. చాలా మంది చేసేది ఇదే. తన కీర్తిని మరింతగా పెంచుకోవడానికి రకరకాల కొత్త విషయాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూనే ఉన్నాడు. చిత్రలేఖనం, శిల్పాలు చేయడం, పాటలు పాడడం, చక్రాలు చేయడం కూడా అతను నేర్చుకున్నాడు. ఇప్పటి వరకు జీవితంలో తాను చూసిన పనులన్నీ, చేయడం నేర్చుకున్నాడు. అతను తన తెలివితేటలు చూసుకుని చాలా గర్వపడుతూఉంటాడుబీ ఎందుకంటే ఒక సాధారణ వ్యక్తి ఒకటి, రెండు లేదా మహాఅయితే మూడు పనులు చేయగలుగుతాడు. కానీ ఇక్కడ ఉన్న ఈ ప్రత్యేకమైన వ్యక్తి ప్రతిదీ చేయగలగడమే కాకుండా అన్నీ చాలా బాగా చేయగలడు కూడా. ఒక రోజు అతను, గౌతమ బుద్ధుడిని చూడడం తటస్థించింది. ఒక వ్యక్తిని చూసి అసూయపడడం అతనికి ఇదే మొదటిసారి. అప్పటిదాకా తనని చూసి అసూయపడే వాళ్లను మాత్రమే చూసాడు. ఎక్కడ అసూయ ఉంటుందో, అక్కడ పోలిక ఖచ్చితంగా ఉంటుంది. కాబట్టి ఈ వ్యక్తి తనను తాను బుద్ధుడితో పోల్చుకోవడం మొదలుపెట్టాడు. బుద్ధుడి వద్ద ఒక భిక్ష పాత్ర మాత్రమే ఉందని గమనించాడు, కానీ అతని వద్ద చాలా డబ్బు ఉంది. బుద్ధుని బట్టలు చాలా మామూలుగా ఉన్నాయి, కానీ తాను మాత్రం అత్యుత్తమమైనవి, విలువైన దుస్తులతో ఆకర్షణీయంగా ఉన్నాడు. బుద్ధుడు నేలపై చెప్పులు లేకుండా నడుస్తాడు, చెప్పులు లేకుండా నడిచే అవసరం తనకు ఎప్పుడూ రాదు. ఈ విధంగా, ఆ వ్యక్తి బుద్ధుడిని వందల విషయాలలో పోల్చడం కొనసాగించాడు, కానీ ఎన్నిరకాలుగా పోల్చిచూసినా కూడా, బుద్ధుడి పట్ల అతనికున్న అసూయ ఒక్క శాతం కూడా తగ్గలేదు. తనలో తాను ఇలా ఆశ్చర్యపోయాడు: "అతని కంటే 100 రెట్లు మెరుగైన జీవితం నాకు ఉన్నప్పుడు, ఈ పేద సన్యాసిని చూసి నేను ఎందుకు అసూయపడుతున్నాను? ! ప్రజలందరూ కూడా అతనికి చాలా గౌరవం ఇస్తున్నారు. అతనిని చూసి నేను అసూయపడే విషయం – అతని వద్ద ఉన్నది, నావద్ద లేనిది, ఏమిటి?" చాలా సమయం తన స్వంత ఆలోచనలలో, ప్రశ్నలలో మునిగిపోయిన తర్వాత, ఆ వ్యక్తి స్వయంగా బుద్ధుని వద్దకు వెళ్లి అతని విజయరహస్యమేమిటని అడగాలని నిర?యించుకున్నాడు. ఆ వ్యక్తి తన సేవకులతో కలిసి బుద్ధుని వద్దకు వెళ్లి, "నేను ఈ పట్టణంలోకెల్లా అత్యంత తెలివైనవాడిని, చాలా సంతోషకరమైన వ్యక్తిని. మీ చుట్టూ ఏ పని జరుగుతున్నా, ఆ పనులన్నీ ఎలా చేయాలో నాకు తెలుసు. నేను ఏ పనినైనా అతి తక్కువ సమయంలో నేర్చుకోగలను. నా చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరూ నన్ను గౌరవిస్తారు. అయినా కూడా నాకు మీ మీద అసూయగా ఉంది. మీరు ఏమి సాధించారో తెలుసుకోవాలన్న ఆత్రుతతో ఉన్నాను. ఇంతమంది మిమ్మల్ని ఎందుకు గౌరవిస్తున్నారు?" బుద్ధుడు ప్రశాంతంగా ఇలా సమాధానమిచ్చాడు, "అలాంటి విజయాలేమీ నేను సాధించనప్పటికీ, ఒక విజయం సాధించానని మాత్రం చెప్పగలను." ఆ వ్యక్తి "అదేమిటో నేను తెలుసుకోవచ్చా?", అని అడిగాడు.

దానికి బుద్ధుడు, "నేను సాధించిన విజయాలన్నింటినీ వదిలేసుకోవడమే నేను సాధించిన విజయం", అని అన్నాడు ఆ వ్యక్తి ఆశ్చర్యానికి లోనయ్యి, బుద్ధుడితో ఇలా అన్నాడు, " మీరన్నది నాకు అర్థం కాలేదు." బుద్ధుడు ఇలా అడిగాడు, "నిన్ను ఎవరైనా మెచ్చుకుంటే నీకు ఇష్టమా?" దానికి ప్రతిస్పందిస్తూ, "అవును, అందరూ అది ఇష్టపడతారు కదా."

**బుద్ధుడు, "మరి దూషిస్తే?"** ఆ వ్యక్తి, "ఈ ప్రపంచంలో ఎవరికీ దూషింపబడటం ఇష్టముండదు కదా?" బుద్ధుడు ఇలా అన్నాడు, "సంతోషాన్ని కలిగించేదాన్ని, బాధ కలిగించేదాన్ని – నేను రెండింటిని అధిగమించాను. నేను దూషించటం వల్ల బాధపడను, లేదా ఏ ప్రశంసల వల్లా సంతోషించను. అదే నీకు, నాకు మధ్య ఉన్న తేడా."

**దానికి అతను, "అది ఎలా సాధ్యమవుతుంది?"** బుద్ధుడు నవ్వి, "మీరు వందలాది విషయాలు నేర్చుకున్నారు, కానీ ఒక ముఖ్యమైన విషయం నేర్చుకోవడం మర్చిపోయారు" అని అన్నాడు.

**ఆ వ్యక్తి ఆశ్చర్యంతో, "ఏమిటది?"** "మీ మనస్సును ఎలా నియంత్రించాలో మీకు తెలుసా?", బుద్ధుడు అడిగాడు. ఇది విన్న వ్యక్తి తన అసూయకు కారణం ఏమిటో తక్షణమే గ్రహించాడు. బుద్ధుడు ఇలా కొనసాగించాడు, "తన మనస్సును గెలవని వ్యక్తి, ప్రపంచాన్ని జయించినా ఏమీ గెలవనట్టేబీ తన మనస్సును జయించి, ప్రతిదీ కోల్పోయిన వ్యక్తి వాస్తవానికి ప్రతిదీ గెలిచినట్లే, ఎందుకంటే తన మనస్సును నియంత్రించేవాడు మాత్రమే నిజంగా సంతోషంగా ఉంటాడు." బుద్ధుని మాటలు వినగానే, ఆ వ్యక్తి యొక్క అహం కరిగిపోయి, బుద్ధుడిని ఇలా అడిగాడు, "నా మనస్సును ఎలా జయించాలో నాకు నేర్పించగలరా?" బుద్ధుడు, "తప్పకుండా, కానీ మీ విజయాలను మీ నుండి తీసివేయాల్సివస్తుంది", అని సమాధానమిచ్చాడు. ఆ వ్యక్తి, "నేను సిద్ధంగా ఉన్నాను", అని ఆ రోజు నుండి ధ్యానం చేయడం ప్రారంభించాడు. ఎందుకంటే మనస్సును అదుపులో ఉంచుకోవడానికి ధ్యానం ఒక్కటే మార్గం అని తెలుసుకున్నాడు కాబట్టి. మనస్సు ఒక సామరస్య స్థితిలో ఉన్నట్లయితే, బాహ్య పరిస్థితుల, బాహ్య వాతావరణ ప్రభావం దానిపై ఉండదు, అంతరంగంలోని అలజడి కూడా ఉండదు. ధ్యానం యొక్క నిరంతర సాధనతో, మనస్సు ప్రశాంతంగా, స్థిరంగా ఉంటుంది. మనస్సు యొక్క కార్యకలాపాలను నిశ్చలపరచడంలో, స్థిరపరచడంలోనే మన ఆనందపు రహస్యం దాగి ఉంది

**పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)**

## తెలంగాణలో రూ.8,000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి ఆస్కారం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, కొందరు సిబ్బంది లంచాలకు అలవాటు పడుతూనే ఉన్నారు. తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఓ మహిళా పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అధికారికంగా చేయాల్సిన పని కోసం ఆమె ఒక వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసి, తీసుకుంటున్న సమయంలో ఈ ఘటన సోమవారం వెలుగుచూసింది. సంగారెడ్డి జిల్లా, మునిపల్లి మండలం పరిధిలోని బుధేరా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పట్లోళ్ల నాగలక్ష్మి ఏసీబీకి పట్టుబడ్డారు. తన ఓపెన్ ప్లాట్‌కు కొత్త నంబర్ కేటాయించాలని, అదేవిధంగా వాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఒక వ్యక్తి పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ఈ పనులు పూర్తిచేయడానికి కార్యదర్శి నాగలక్ష్మి సదరు వ్యక్తి నుంచి రూ.8,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు వల పన్నారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం, కార్యదర్శి నాగలక్ష్మి ఫిర్యాదుదారు నుంచి రూ.8,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**లంచం అడిగితే ఫిర్యాదు చేయాలని సూచన** ఈ నేపథ్యంలో ఏసీబీ ప్రజలకు సూచన చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు లేదా సిబ్బంది లంచం అడిగితే నిరభయంగా తమకు ఫిర్యాదు చేయాలని తెలంగాణ ఏసీబీ అధికారులు ప్రజలకు సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేయవచ్చని తెలిపారు. అంతేకాకుండా, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com